/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | శనివారం • 8-4-2023 • సంపుటి:7 • సంచిక:93 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

చైత్రమాసం, శనివారం, తిథి: తదియ, ఉ.10.11 నుంచి రేపు ఉ.9.35 వరకు, నక్షత్రం: విశాఖ, మ.1.59 నుంచి రేపు మ.2.00 వరకు, వర్జ్యం: సా.7.35-9.11 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.53-మ.12.42 వరకు, రాహుకాలం: ఉ.9.13-మ.10.46 వరకు

## శరవేగంగా అయోధ్య రామాలయ నిర్మాణం పనులు



అయోధ్య, ఏప్రిల్ 7: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామ మందిరం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే దాదాపు సగం పనులు పూర్తయ్యాయి. ఈ నిర్మాణ ఫొటోలను ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ట్విటర్లో పంచుకున్నారు. 2023 చివరి నాటికి ఈ మందిరం సిద్ధమవుతుందని తెలిపారు. గర్భగుడిలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత 2024 మకర సంక్రాంతి తర్వాత నుంచి అయోధ్య రాముడిని దర్శించుకొనేందుకు భక్తులను అనుమతించనున్నట్టు ఇప్పటికే ట్రస్టు సభ్యులు వెల్లడించారు. ఈ పుణ్యక్షేత్రంలోని ..మిగతా 2లో

## ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా రహస్య ప్లాన్ లీక్..!



న్యూయార్క్: వేసవిలో రష్యాను ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఎటువంటి సాయం చేయాలో క్షుణ్ణంగా సిద్ధం చేసిన ప్రణాళిక లీకైంది. ఇది ఇంటర్నెట్‌లో దర్శనమిస్తోంది. ఈ విషయాన్ని అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ఈ భద్రతా వైఫల్యాన్ని తాము పరిశీలిస్తున్నమని పెంటగాన్ ..మిగతా 2లో

# వైసీపీ ఓడిపోతోందని జగన్‌కూ తెలుసు



టీడీపీ వైపు ఎమ్మెల్యేల చూపు?

రాష్ట్రంలో పేదలు బతికే పరిస్థితి లేదు

రెచ్చిపోతున్న ల్యాండ్, శాండ్ మాఫియా

టీడీపీ ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ

అమరావతి, ఏప్రిల్ 7 (మనం న్యూస్): ఏపీలో వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఇవాళ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అల్లుడు నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనేందుకు శింగనమల వచ్చిన బాలయ్య.. పాదయాత్రలో పాల్గొన్న అనంతరం జగన్ సర్కార్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా వైసీపీ తాజా పరిస్థితి, వైసీపీ ఎమ్మెల్యేల గురించి బాలయ్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి. ఏపీలో వైసీపీ ఓటమి అంచుల్లో ఉందని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. ఆ విషయం జగన్‌కూ తెలుసన్నారు. అందుకే వైసీపీ ఎమ్మెల్యేలు చాలా మంది టీడీపీతో టచ్‌లోకి వస్తున్నారన్నారు. వారిలో అసంతృప్తి పెరిగిపోతోందని బాలయ్య ..మిగతా 2లో





## ఇండియాకు చదువుకున్న ప్రధాని కావాలి..

జైలు నుంచి మోదీకి సిసోడియా లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలులో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ప్రధాని నరేంద్రమోదీకి జైలు నుంచే లేఖ రాశారు. సీఎం కేజ్రీవాల్ లాగా సిసోడియా కూడా ప్రధాని విద్యార్హతపై ప్రశ్నలు లేవనెత్తారు. మనీష్ సిసోడియా రాసిన లేఖను సీఎం కేజ్రీవాల్ ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ లేఖలో సిసోడియా ప్రధానిపై విమర్శలు గుప్పించారు. భారత దేశానికి విద్యావంతుడైన ప్రధాని కావాలన్నారు. మురికి కాలువలోని డర్టీ ..మిగతా 2లో




## పెరుగుతున్న కోవిడ్ కేసులు..

మాక్ డ్రిల్స్ నిర్వహించండి..

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : దేశంలో మరోసారి కరోనా రక్కసి కోరలు చాస్తోంది. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్రాలతో సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి. కరోనా కేసులు పెరుగుదలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరోనా నిర్ధరణ పరీక్షలు పెంచాలని మాండవీయ కోరారు. దేశ వ్యాప్తంగా ఏప్రిల్ 10, 11వ తేదీల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలన్నారు. అక్కడి పరిస్థితులను సమీక్షించేందుకు అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు మాక్ డ్రిల్స్ నిర్వహించే ఆస్పత్రులకు వెళ్లాలన్నారు. ఎమర్జెన్సీ హాట్‌స్పాట్లను గుర్తించాలని.. కరోనా పరీక్షలు, వ్యాక్సిన్లను అందించాలని.. మరింతగా పెంచాలని, ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో ఓసారి మంత్రులు చూడాలని మన్సుఖ్ మాండవీయ రాష్ట్రాలకు సూచించారు. అప్రమత్తంగా ఉండాలని, అనవసర భయాందోళనలకు గురికావద్దని ..మిగతా 2లో



## మళ్లీ పెరగనున్న డీఏ

ప్రభుత్వ ఉద్యోగులకు డబుల్ బొనాంజా..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: కేంద్ర ప్రభుత్వం గవర్నమెంట్ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరువు భత్యాన్ని పెంచుతూ కీలక ప్రకటన చేసింది. ఇప్పుడు అదే తరహాలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కరువు భత్యాన్ని పెంచుతున్నాయి. కేంద్రం తరహాలో రాష్ట్రాల్లోనూ డీఏ పెంపు ప్రతిపాదన సిద్ధమైంది. రాష్ట్ర ఉద్యోగుల డియర్నెస్ అలవెన్స్‌ను కేంద్రానికి బదిలీ చేసేందుకు ఆర్థిక శాఖ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగుల డియర్నెస్ అలవెన్స్ పెంపునకు ప్రభుత్వం అంగీకరిస్తే.. అది 42 శాతానికి పెరుగుతుందని ..మిగతా 2లో

## ఒకటో తేదీ జీతాలు ఇవ్వలేని పరిస్థితి

అప్పుడు జీతం పెరిగితే.. ఇప్పుడు పడితే సంతోషించాల్సి వస్తోంది

ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తాం

ఫిబ్రవరిలో సీఎస్‌కు లేఖ ఇచ్చినా డిమాండ్లు పరిష్కారం కాలేదు

ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు



అమరావతి, ఏప్రిల్ 7 (మనం న్యూస్): ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితి రాష్ట్రంలో తప్ప మరెక్కడా లేదని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. జీతాలు ..మిగతా 2లో

## సీఎం జగన్‌కు సెల్ఫీ ఛాలెంజ్..!

నాలుగేళ్లలో నువ్వు కట్టిన ఇళ్లు ఎన్ని..?

నువ్వు కట్టిన ఇళ్లు ఎక్కడ?

జవాబు చెప్పగలవా?

జగన్‌కు ట్యాగ్ చేస్తూ సెల్ఫీ ఫోటోతో చంద్రబాబు ట్వీట్




అమరావతి, ఏప్రిల్ 7 (మనం న్యూస్): సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. నెల్లూరులో గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సందర్శించిన టీడీపీ అధినేత.. టిడ్కో ఇళ్ల ముందు సెల్ఫీ దిగి సీఎం జగన్‌కు ఛాలెంజ్ విసురుతూ ట్వీట్ చేశారు. 'చూడు.. జగన్! ఇవే మా ప్రభుత్వ హయాంలో పేదలకు నాడు నెల్లూరులో కట్టిన వేలాది టిడ్కో ఇళ్లు అంటూ ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో నాడు కట్టిన లక్షల ఇళ్లకు ఇవే సజీవ సాక్ష్యం అంటూ కామెంట్ పెట్టారు.. ఈ నాలుగేళ్లలో నువ్వు కట్టిన ఇళ్లు ఎన్ని..? నువ్వు కట్టిన ఇళ్లు ఎక్కడ? జవాబు చెప్పగలవా? అంటూ జగన్‌కు ట్యాగ్ చేస్తూ సెల్ఫీ ఫోటోతో ట్వీట్ చేశారు చంద్రబాబు.. తన మొబైల్ ఫోన్‌తో స్వయంగా నెల్లూరు టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద సెల్ఫీ దిగి చాలెంజ్ ..మిగతా 2లో



## అదానీ గ్రూప్‌నకు చైనా కంపెనీతో సంబంధాలు..

దేశ భద్రతకు ముప్పు!

కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ట్వీట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో అదానీ వ్యవహారం కుదిపేసింది. బడ్జెట్ సమావేశాలు మొత్తం అదానీ వ్యవహారంపైనే చర్చించాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పట్టుబట్టిన సంగతి తెలిసిందే. తాజాగా అదానీ గ్రూప్‌పై కాంగ్రెస్ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. రోడ్లు, ..మిగతా 2లో

## దేశ చరిత్రలోనే ఇలాంటి కార్యక్రమం జరగలేదు

20వ తేదీ వరకూ 'జగనన్నే మా భవిష్యత్'

మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి, ఏప్రిల్ 7 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నేటి నుంచి ప్రారంభమయ్యే 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ఈ నెల 20వ తేదీ వరకూ కొనసాగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలోనే ఇలాంటి కార్యక్రమం జరగలేదని స్పష్టం చేశారు. కాగా, మంత్రి బొత్స శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం. 1.60 కోట్ల కుటుంబాలను సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలుస్తారు. నాడు-నేడు పాలనలో వ్యత్యాసాన్ని వివరిస్తారు. ఇంటింటికీ స్టిక్కర్ అంటిస్తారు. ఈ ప్రోగ్రామ్ ..మిగతా 2లో

## జగన్ పాలనపై అన్ని వర్గాలు సంతృప్తి..

ప్రజలకు ఏం కావాలో ఆయనకే తెలుసు..!

వైసీపీ ఎంపీ మార్గాని భరత్ రామ్



అమరావతి, ఏప్రిల్ 7 (మనం న్యూస్): పేదల గుండె చప్పుడు, వారి హృదయంలో మాట, వారికేమి అవసరమో ఒక్క సీఎం వైఎస్ జగనన్నకే తెలుసునని, అందుకే ప్రజలంతా 'జగనన్నే మా భవిష్యత్తు' అంటున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. రాజమండ్రి 38వ వార్డు సీతంపేట ఫారెస్ట్ కల్యాణ మండపంలో 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రచార కార్యక్రమాన్ని ఎంపీ భరత్, రాజ్యసభ సభ్యుడు, ఉభయ గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ ..మిగతా 2లో



## నంది పురస్కారాలపై అనేక అపోహలున్నాయి

పోసాని సంచలన వ్యాఖ్యలు

2



## జగన్‌ని ఎవరూ నమ్మడం లేదు

ఇంత ఫెయిల్యూర్ సీఎం దేశంలోనే లేడు

రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశారు

టీడీపీ నేతల యనమల రామకృష్ణుడు

2

### మంచిమాట

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.

శుభోదయం

## బీజేపీ ఎదిగేకొద్దీ.. కాంగ్రెస్ దిగజారింది

తప్పుడు నిర్ణయాల వల్లే కాంగ్రెస్ ఓటమి

బీజేపీలో చేరిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి



వివరాలు 2

## తిరుమలకు పోటెత్తిన భక్తులు



## ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా రహస్య ప్లాన్ లీక్..!

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది. 'మాకు ఆ సోషల్ మీడియా పోస్టుల విషయం తెలుసు. ఈ విషయాన్ని మా శాఖ విశ్లేషిస్తోంది' అని పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనా సింగ్ వివరణ ఇచ్చారు. అమెరికా-నాటో వ్యూహ పత్రం ట్విటర్, టెలిగ్రామ్‌లో దర్శనమిస్తోంది. దీనిలో ఛార్టులు, ఆయుధ డెలివరీల వివరాలు, బెటాలియన్ బలాలు, ఇతర సున్నితమైన సమాచారం ఉంది. ఈ పత్రం కనీసం 5 వారాల కిందటిదిగా తెలుస్తోంది. దీనిలో ఏప్రిల్ 1 తేదీ వరకు ప్లానింగ్ క్షుణ్ణంగా ఉంది. 12 ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వివరాలు కూడా ఉన్నాయి. వీటిల్లో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా-నాటో శిక్షణ ఇచ్చాయి. ఉక్రెయిన్‌కు 250 ట్యాంకులు, 350 మోటరైజ్డ్ బ్రిగేడ్లు అవసరమని గుర్తించారు. లీకైన పత్రాల్లో ఒక టాప్ సీక్రెట్ డాక్యుమెంట్ కూడా ఉంది. ఇది రష్యా అనుకూల ప్రభుత్వ ఛానల్స్‌లో తిరుగుతోంది. దీంతోపాటు ఉక్రెయిన్ ఆధీనంలోని ప్రాంతాల్లో మందుగుండు ఖర్చును కూడా ఈ పత్రాల్లో వెల్లడించారు. వీటిల్లో హిమార్స్ రాకెట్ వ్యవస్థల ఖర్చు కూడా ఉంది. ఈ పత్రాలను కొందరు పశ్చిమ దేశాల నిపుణులు కొట్టిపారేస్తున్నారు. వీటిల్లో ఉక్రెయిన్ బలగాల నష్టాలను ఎక్కువగా.. రష్యా బలగాల నష్టాలను తక్కువగా చూపుతున్నారని పేర్కొన్నారు.

## శరవేగంగా అయోధ్య రామాలయ నిర్మాణం పనులు

(మొదటిపేజీ తరువాయి)

గర్భగుడిలో రామ్‌లల్లా విగ్రహం 51 అంగుళాలు ఉంటుంది. వాస్తును పరిగణనలోకి తీసుకొని రామ మందిరం, పరిసరాల విస్తీర్ణాన్ని 67 ఎకరాల నుంచి 110 ఎకరాలకు పెంచినట్లు ఆలయ ట్రస్ట్ వర్గాలు చెబుతున్నాయి. రూ.1,000 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఆలయం నిర్మాణం చేపట్టారు. భారతీయ సంస్కృతిని తెలియజేసే చిత్రాలతో కూడిన కుడ్యాలను రామమందిరంలో నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఢిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్‌తో పాటు, మత పెద్దలు, కళా నిపుణుల బృందం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయం కాకుండా, ఇక్కడ మ్యూజియం, డిజిటల్ ఆర్కైవ్స్ పరిశోధనా కేంద్రం కూడా ఉంటాయని తెలిపారు.

## ఇండియాకు చదువుకున్న ప్రధాని కావాలి..

(మొదటిపేజీ తరువాయి)

గ్యాస్‌ని టీ, పుడ్ తయారు చేయడానికి ఉపయోగించవచ్చని ప్రధాని చెప్పడాన్ని వింటే నా గుండె తరుక్కుపోతోంది. మేఘాల వెనక ఉన్న విమానాలను రాడార్లు గుర్తించలేవనే వ్యాఖ్యలతో పాఠశాల, కళాశాల విద్యార్థులను ప్రధాని ఎగతాళి చేస్తున్నారని సిసోడియా లేఖలో పేర్కొన్నారు. గతంలో నేను పెద్దగా చదువుకోలేదని ప్రధాని చెబుతున్న వీడియోలు చూశానని, తాను గ్రామంలో పాఠశాలలో చదువుకున్నానని అన్నారని, ఒకరు తక్కువగా చదువుకోవడాన్ని గొప్పగా చెబుకుంటారా..? అని ప్రశ్నించారు. దేశ యువత ఏదో సాధించాలనే ఆశతో ఉన్నారని, అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, యువత ప్రపంచాన్ని గెలవాలని కోరుకుంటున్నారని, సైన్స్ అండ్ టెక్నాలజీలో అద్భుతాలు చేయాలనుకుంటున్నారు, చదువుకోని ప్రధాని యువత ఆకాంక్షలను నెరవేర్చగల సత్తా ఉందా..? అంటూ ప్రశ్నించారు. ఓ వైపు జనాభా పెరుగుతుంటే ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా పెరగాలి అని ఆయన అన్నారు. మనీష్ సిసోడియా రాసిన లేఖపై సీఎం కేజ్రీవాల్ స్పందించారు. తక్కువ చదువుకున్న ప్రధాని దేశానికి ప్రమాదకరం అని, మోదీజీకి సైన్స్ అర్థం కాదని, మోదీకి చదువు ప్రాధాన్యం అర్థం కావడం లేదని, గత కొద్దికాలంగా 60 వేల స్కూళ్లు మూతపడ్డాయని, భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యావంతులైన ప్రధాని అవసరం అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రధాని విద్యార్హతకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని 2016లో గుజరాత్ యూనివర్సిటీని సమచార కమిషనర్ ఆదేశించారు. అయితే దీనిని వ్యతిరేకిస్తూ హైకోర్టులో గుజరాత్ యూనివర్సిటీ పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవల ప్రధాన సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ, కేజ్రీవాల్‌కు రూ.25,000 జరిమానా విధిస్తూ గుజరాత్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

## మళ్లీ పెరగనున్న డీఏ

(మొదటిపేజీ తరువాయి)

అంచనా. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 38 శాతం డీఏ లభిస్తుండగా.. ఇందులో 4 శాతం పెరుగుతుందని అంచనా. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత జనవరి 1, 2023 నుంచి డీఏ పెంపు అమల్లోకి వస్తుంది. ఈ నిర్ణయంతో 19,300 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని ఓ అధికారి తెలిపారు. డీఏ పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు అదనపు భారం పడనుంది. డీఏ పెంపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు రూ.500 నుంచి రూ.9000 లబ్ది చేకూరనుంది. పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల డీఏలు కూడా పెరగనున్నాయి. కేంద్ర ఉద్యోగుల డీఏ, డీఆర్లను 4 శాతం పెంచుతూ మోదీ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు తర్వాత దాదాపు కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఆ తర్వాత ఉద్యోగుల డీఏ 38 శాతం నుంచి 42 శాతానికి పెరిగింది.

## అదానీ గ్రూప్‌నకు చైనా కంపెనీతో సంబంధాలు..

(మొదటిపేజీ తరువాయి)

రైల్వేలు, ఓడరేవులు, విమానాశ్రయాలు వంటి అన్ని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో అదానీ గ్రూప్‌నకు చైనా కంపెనీతో వ్యాపార సంబంధాలు ఉన్నాయని తెలిపింది. ఇది దేశ భద్రతకు ముప్పు కలిగిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. చైనాకు చెందిన చాంగ్ చియాన్ టింగ్ యాజమాన్యంలోని కంపెనీ - అదానీ గ్రూప్‌నకు సబ్ కాంట్రాక్టర్ అని అదానీ సోదరుడి భాగస్వామి అని కాంగ్రెస్ ప్రతినిధి సుప్రియా ష్రినేట్ ఆరోపించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని స్థలాల పేర్లను చైనా మూడుసార్లు మార్చిందన్నారు. అయితే చైనా యాజమాన్యంలోని కంపెనీకి అదానీ గ్రూప్‌తో ఉన్న లింక్‌లు చైనాతో ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న ప్రత్యేక సంబంధాన్ని చూపుతున్నాయని తెలిపారు. ఇది పూర్తిగా దేశ వ్యతిరేకం అని ఆమె అన్నారు.ఇది జాతీయ భద్రతకు ముప్పు కాకపోతే ఏమిటి? అని ఆమె ప్రశ్నించారు. ఈ సంబంధం కారణంగానే మోదీ చైనాకు క్లీన్ చిట్ ఇచ్చారని, అందుకే చైనా లేదా అదానీ సమస్యపై ఆయన ఇంకా మౌనం వీడలేదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆరోపించారు. చైనీస్ కంపెనీపై ప్రభుత్వం ఎప్పుడు విచారణ జరుపుతుంది? అని నిలదీశారు. అదానీ గ్రూపునకు చెందిన షెల్ కంపెనీల్లో డిపాజిట్ అయినట్లు ఆరోపించబడిన రూ. 20,000 కోట్ల మూలాన్ని కనుగొనాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ట్విట్టర్లో మాట్లాడుతూ.. 'చైనీస్‌పై ప్రధాని మౌనంగా ఉండడానికి కారణం రోజురోజుకూ స్పష్టమవుతోంది. అదానీకి చైనాతో ఉన్న సన్నిహిత సంబంధాలే దీనికి కారణం. 'హమ్ అదానీకే హై కౌన్' సిరీస్‌లో మేము దీనిని మొదట మార్చి 3న ప్రస్తావించాము, ఈ రోజు మరిన్ని విషయాలు వెల్లడయ్యాయి'' అంటూ ఆయన ట్వీట్ చేశారు.

# బీజేపీ ఎదిగేకొద్దీ.. కాంగ్రెస్ దిగజారింది



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, ఆ పార్టీ ముఖ్యనేతలు అరుణ్ సింగ్, లక్ష్మణ్ సమక్షంలో శుక్రవారం ఆయన కాషాయ కండువా వేసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరి కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారని.. దీంతో ఏపీలో తమ పార్టీ బలోపేతం అవుతుందని ప్రహ్లాద్ జోషి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కిరణ్ కుమార్ రెడ్డి వివిధ పదవులు చేపట్టారు. 2010 నవంబర్ 25 నుంచి 2014 మార్చి 1 వరకు సీఎంగా ఆయన పనిచేశారు. అంతకుముందు శాసనసభ స్పీకర్‌గా, ప్రభుత్వ చీఫ్ విప్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర విభజన అనంతరం జై సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు. 2014 ఎన్నికల్లో అదే పార్టీ తరపున ఆయన బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. ఆ తర్వాత కొద్దికాలం రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన కిరణ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దేశ నిర్మాణం, పేదరిక నిర్మూలనకు బీజేపీ చేస్తున్న కృషి నచ్చడంతోనే ఆ పార్టీలో చేరినట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో కాషాయ పార్టీలో చేరిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పార్టీ కార్యకర్తల అమోఘమైన కృషి వల్లే బీజేపీ బలీయమైన శక్తిగా తయారైందని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో అలాంటి పరిస్థితి లేదన్నారు. అక్కడ పార్టీ పటిష్ఠత, కార్యాచరణపై నాయకులతో కనీస చర్చ కూడా ఉండదని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే కాంగ్రెస్‌తో తమ కుటుంబానికి ఉన్న ఆరు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్నట్లు చెప్పారు.

'కాంగ్రెస్ అధిష్ఠానం తప్పుడు నిర్ణయాలతో ఆ పార్టీ అధికారం కోల్పోయింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో పార్టీ నాయకత్వం చెల్లాచెదురైంది. ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియని అయోమయం ఏర్పడింది. బీజేపీ ఎదిగేకొద్దీ కాంగ్రెస్ దిగజారుతూ వచ్చింది. పరిస్థితులు, పరిణామాలను అర్థం చేసుకుని కాయకల్ప చికిత్స చేసుకోవడంలో ఆ పార్టీ విఫలమైంది. వాస్తవాలు గ్రహించకుండా మేం చేసిందే సరైనదనే ధోరణి కాంగ్రెస్‌లో ఉంది. దేశ నిర్మాణం పట్ల బీజేపీ నాయకత్వంలో స్పష్టమైన అవగాహన ఉంది. శక్తిమంతమైన నాయకులే ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు. పేదలకు సేవ చేయడమే జాతి నిర్మాణమన్న సంకల్పం బీజేపీకి ఉంది. దేశం కోసం మోదీ, అమిత్‌షా కంకణబద్ధులై ఉన్నారు' అని కిరణ్ కుమార్ రెడ్డి కొనియాడారు.

# నంది పురస్కారాలపై అనేక అపోహలున్నాయి

అమరావతి: నంది అవార్డులపై సినీ నటుడు, దర్శకుడు పోసాని కృష్ణమురళి సంచలన వ్యాఖ్యలు చేశారు. నంది పురస్కారాలపై అనేక అపోహలు ఉన్నాయని, గ్రూపులు, కులాలవారీగా పంచుకునేవారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో అవార్డుల పంపకాలు అలాగే జరిగేవని ఆరోపించారు. శుక్రవారం ఏపీ ఫైబర్ నెట్ 'ఫస్ట్ డే ఫస్ట్ షో' సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోసాని మాట్లాడారు. ''దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీ ఫైబర్ నెట్‌లో సినిమాలు చూసే అవకాశం ఏపీ ప్రభుత్వం కల్పిస్తోంది. 'టెంపర్'లో నటనకు గానూ కర్మకాలి నాకు అవార్డు ఇచ్చారు. తప్పక ఇవ్వని పరిస్థితుల్లో వేరే ఆప్షన్ లేక నాకు ఇచ్చారు. నేను కూడా వెళ్లి తీసుకున్నా. అసలు ఎవరెవరికి ఏయే అవార్డులు ఇచ్చారో చూశా. అప్పుడు అవార్డుల కమిటీలో 11మంది ఒక వర్గం వారే ఉన్నారు. దీంతో అవార్డులు ఇచ్చిన తీరు చూసి నాకు నచ్చక నాకు వచ్చిన దాన్ని కూడా వద్దని చెప్పా. అవార్డులు అనేవి కులాలు, మతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలి. తెలుగు ఇండస్ట్రీని కులాలు, మతాలు కాదు శాసించేది. డబ్బు ఒక్కటే'' అని అన్నారు.

**అది పోసాని వ్యక్తిగత అభిప్రాయం: ప్రసన్న కుమార్**

నంది అవార్డులపై పోసాని కృష్ణమురళి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత అభిప్రాయమని ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ అన్నారు. 'అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన



కార్యక్రమం కాబట్టి, పార్టీ పరంగా మాట్లాడి ఉండవచ్చు. నంది అవార్డుల ఎంపిక అనేది చాలా పారదర్శకంగా జరిగింది. జాతీయ అవార్డుల విషయంలోనూ ఇలాంటి కామెంట్స్ వినపడుతూనే ఉంటాయి. సినిమాలో దమ్ము ఉంటే కులం, మతం, జాతి, ప్రాంతం అనేది చూడరు. అలాగే సొసైటీకి ఉపయోగపడే ఎలిమెంట్స్ ఉన్నాయా? అని చూసి ఇస్తారు. పోసాని కృష్ణమురళి గారికి టెంపర్‌లో అవార్డు వచ్చిందంటే ఆయన కులం, మతం చూసి ఇవ్వలేదు. ఆయన నటన చూసి ఇచ్చారు. అప్పుడు నంది అవార్డు ఎంపిక కమిటీలో జీవితా రాజశేఖర్ ఉన్నారు. పరుచూరి బ్రదర్స్ గొప్ప రచయితలు. వాళ్లు అసలు కులాన్ని పరిగణనలోకి తీసుకోరు. వారికి కమ్యూనిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తులు. సినిమా ఇండస్ట్రీలో పనితీరునే పరిగణనలోకి తీసుకుంటారు'' అని పేర్కొన్నారు.

# జగన్ పాలనపై అన్ని వర్గాలు సంతృప్తి..

(మొదటిపేజీ తరువాయి)

పిల్లి సుభాస్ చంద్రబోస్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్స్, కరపత్రాలు, మొబైల్ ఫోన్ స్టిక్కర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకూ జరగలేదన్నారు. ఇక, ఏపీలో వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పాలన ఒక మహా యజ్ఞంలా నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని తెలిపారు ఎంపీ భరత్. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినది మొదలు నేటి వరకూ ఈ నాలుగేళ్లలో రూ.2లక్షల కోట్లకు పైగా సంక్షేమ పథకాల ద్వారా నిరుపేద లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలోకి నేరుగా సొమ్ములు జమ చేసిన ఘనత జగనన్నదని అన్నారు. నాలుగు సంవత్సరాలలోనే ఇంత అభివృద్ధి చేస్తే, మరో ఐదు సంవత్సరాలు మళ్లీ సీఎంగా జగనన్నకే అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని మరింత సర్వతోముఖాభివృద్ధి చేస్తారన్నారు. పేదలను అన్ని విధాలా ఆదుకుని, వారి జీవన విధానంలో పెనుమార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కొనసాగిస్తున్నారని ఎంపీ భరత్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపన దిశగా జగన్ పాలన కొనసాగుతోందని, జగన్ పాలనపై అన్ని వర్గాల నుండి పూర్తి సంతృప్తి, హర్షం వ్యక్తమవుతోందని ఎంపీ భరత్ తెలిపారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో గృహసారథులు, కన్వీనర్లు ప్రతీ ఇంటికి వెళ్లి కనీసం 5 నిమిషాలు ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి.. జగన్ పాలనపైనా, సంక్షేమ పథకాల అమలుపైనా అయిదు ప్రశ్నలు అడిగి, రికార్డు చేసుకుంటారని చెప్పారు. గృహ యజమానుల అనుమతితో 'జగనన్నే మా భవిష్యత్తు' నినాదంతో కూడిన స్టిక్కర్ ఇంటి తలుపునకు అంటించడం, మొబైల్‌కు స్టిక్కర్, అలాగే ఫోన్ ద్వారా సమాచారం పంపడం జరుగుతుందని వివరించారు ఎంపీ మార్గాని భరత్ రామ్.



## సీఎం జగన్‌కు సెల్ఫీ ఛాలెంజ్..!

(మొదటిపేజీ తరువాయి)

విసిరిన చంద్రబాబు.. రాష్ట్రంలో నాటి అభివృద్ధి పనులపై ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసరాలని క్యాడర్, లీడర్లకు పిలుపునిచ్చారు. కాగా, ఇప్పటికే యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తోన్న టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకే ష్ తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, తెచ్చిన ప్రాజెక్టు లు, నిర్మించిన ప్రాజెక్టులు ఇలా.. తన యాత్రలో ఎదురయ్యే అన్నింటి దగ్గర సెల్ఫీలు దిగి.. సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న విషయం తెలిసిందే.. మేం తెచ్చిన ప్రాజెక్టు ఇది.. ఇలాంటి ఒక్కటైనా తెచ్చారా జగన్ రెడ్డీ అంటూ సీఎంను సోషల్ మీడియాలో నిలదీస్తూ వస్తున్నారు లోకేష్.. ఇప్పుడు టీడీపీ అధినేత చం ద్రబాబు కూడా రంగంలోకి దిగి.. సెల్ఫీ ఛాలెంజ్ విసరడం చర్చగా మారింది.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు

### శిలా తోరణం వరకూ క్యూ లైన్

### దర్శనానికి 30 గంటలకు పైగా సమయం

### టీటీడీ ఈవో ధర్మారెడ్డి కీలక ప్రకటన

తిరుమల, ఏప్రిల్ 7 (మనం న్యూస్): తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. 3 రోజుల వరుస సెలవుల నేపథ్యంలో భక్తులు పోటెత్తారు. ఇప్పటికే సర్వ దర్శనం కోసం టోకెన్లు లేకుండా భక్తులు చేరుకున్నారు. సర్వదర్శనానికి టోకెన్లు లేకుండా క్యూలైన్లలో వచ్చిన భక్తులతో వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోని కంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. దీంతో క్యూలైన్ గోగర్భం జలాశయం వరకు చేరుకుంది. శ్రీవారి దర్శనానికి సుమారు 30 గంటల సమయంపైనే పడుతుందని టీటీడీ వర్గాల సమాచారం. సాయంత్రంలోపు భక్తుల రద్దీ తగ్గకపోతే క్యూలైన్‌లో ప్రవేశాన్ని రద్దు చేసి శనివారం ఉదయం నుంచి అనుమతించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రద్దీ పరిస్థితిని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి, ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలను శ్రీవారి సేవకుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. సాయంత్రంలోపు భక్తుల రద్దీ తగ్గకపోతే క్యూలైన్‌లో ప్రవేశాన్ని రద్దు చేసి శనివారం ఉదయం నుంచి అనుమతించే అవకాశం ఉంది. ఇదే సమయంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి కీలక ప్రకటన చేసారు. సుదర్శనం సత్రాల స్థానంలో నూతన అతిధిగృహాలను నిర్మిస్తామని ధర్మారెడ్డి వెల్లడించారు. మార్చి మాసంలో 20లక్షల 57వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ సారి మార్చి



నెలలో హుండీ ఆదాయం రికార్డ్ స్థాయికి చేరింది. హుండీ ద్వారా రూ.120.29 కోట్ల ఆదాయం లభించిందని ధర్మారెడ్డి వెల్లడించారు. కోటి 2 లక్షల లడ్డూలను భక్తులకి విక్రయించామని తెలిపారు. 38 లక్షల 17వేల మంది భక్తులకి అన్నప్రసాద వితరణ చేశామన్నారు. శుక్రవారం శ్రీవారి ఆలయంలో సమయా భావం కారణంగా నిజపాద దర్శనాన్ని పునరుద్ధరించలేమని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. అరవింద్ నేత్రాలయంలో ఐ బ్యాంకు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్నదానంలో నాణ్యతని పెంచేందుకు ఇకపై టెండర్ల ద్వారా కాకుండా మిల్లర్ల ద్వారా బియ్యాన్ని సేకరిస్తామన్నారు.

## పెరుగుతున్న కోవిడ్ కేసులు..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాండవ్య సూచించారు. కోవిడ్ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తమ రాష్ట్రాల్లోని ఆరోగ్య సదుపాయాలు, మౌలిక సదుపాయాలపై సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆరోగ్య మంత్రులందరినీ ఆయన అభ్యర్థించారు. పెరుగుతున్న కరోనా కేసుల దృష్ట్యా సన్నాహాలను వారి స్థాయిలో బలోపేతం చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పెరుగుతున్న కరోనా కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలు అలసత్వం వహించవద్దని ఆయన అన్నారు.

**భారీగా పెరిగిన కేసులు..**

203రోజుల తర్వాత దేశంలో అత్యధికంగా కరోనా కేసులు నమోదయ్యాయి. గురువారం ఉదయం 8 గంటల నుంచి శుక్రవారం ఉదయం 8గంటల వరకు 24 గంటల వ్యవధిలో కొత్తగా 6,050 కేసులకు చేరింది. కరోనా రక్కసి వల్ల 14 మంది మరణించారు. గురువారంతో పోలిస్తే.. ఏడు వందలకు పైగా కేసులు పెరిగాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 6 నాటి కరోనా కేసుల నివేదిక ప్రకారం, గత 24 గంటల్లో దేశంలో 5,335 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్య గత 195 రోజుల్లో అత్యధికం. అంతకుముందు గతేడాది సెప్టెంబర్ 23న 5,383 కేసులు నమోదయ్యాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 25,587కి చేరింది.

## వైసీపీ ఓడిపోతోందని జగన్‌కూ తెలుసు



(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. వైసీపీ అరాచకాల్ని ప్రశ్నించేందుకు అంతా ముందుకు రావాలని కోరారు. జగన్ సీఎం అయ్యాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, పరిశ్రమలు రావడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ల్యాండ్, శాండ్ మాఫియా రెచ్చిపోతోందని బాలకృష్ణ ఆరోపించారు. వీటిని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని విమర్శించారు. పేద వాళ్లు బతికే పరిస్థితి కూడా లేదన్నారు. చెత్త పైనా పన్ను వేసే దౌర్భాగ్య పరిస్థితి ఏపీలో ఉందని బాలయ్య ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో మళ్లీ సైకో పాలన వస్తే ప్రజలు మరో చోటికి వలస పోవాల్సిందేనన్నారు. అప్పుడు రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందన్నారు. లోకేశ్ పాదయాత్ర యువతరానికి స్ఫూర్తి అన్నారు. గతంలో యువత కోసం టీడీపీ ఏం చేసిందో ఆయన చెబుతున్నారని.. సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న లోకేశ్‌కు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.

## ఒకటో తేదీ జీతాలు ఇవ్వలేని పరిస్థితి

(మొదటిపేజీ తరువాయి)

సకాలంలో అందక ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాయని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డితో ఏపీ ఐకాస అమరావతి నేతలు సమావేశమయ్యారు. ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణ లేఖను ఆయనకు అందజేశారు. అనంతరం నేతలు బొప్పరాజు మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరిలో సీఎస్‌కు లేఖ ఇచ్చినా డిమాండ్లు పరిష్కారం కాలేదని బొప్పరాజు చెప్పారు. ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తామని సీఎస్‌కు తెలిపినట్లు వెల్లడించారు. ''ఉద్యోగ సంఘాల పోరాట కార్యాచరణపై సీఎస్‌కు నోటీసిచ్చాం. న్యాయబద్ధంగా రావాల్సిన జీతభత్యాలు ఇవ్వట్లేదు. మేం దాచుకున్న డబ్బుకూ ప్రభుత్వం లెక్కలు చెప్పడం లేదు. జీతాలు రాక ప్రభుత్వ ఉద్యోగులు కష్టాలు పడుతున్నారు. బ్యాంకులకు ఈఎంఐలు చెల్లించలేక వడ్డీలు కట్టాల్సిన దుస్థితి నెలకొంది. కొంతమంది ఉద్యోగులు లోన్ యాప్‌ల ద్వారా డబ్బులు తీసుకొని తిరిగి చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. డీఏలు, పీఆర్సీ బకాయిలు ఎప్పుడు ఇస్తారో చెప్పకపోవడం దారుణం. ఇవన్నీ పరిష్కరించకపోవడం వల్లే ఉద్యమానికి దిగాం. ఒకటో తేదీన జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. తెలంగాణలో ఒక్క డీఏ కూడా పెండింగ్‌లో లేదు. గతంలో జీతం పెరిగితే సంతోషించే వాళ్లం.. ఇప్పుడు జీతం పడితే సంతోషించాల్సి వస్తోంది. పోరాటంలో కలిసి రావాలని ఏపీ ఎన్జీవో ఐకాసను కోరాం. మాతో కలిసొచ్చినా.. లేక విడిగా పోరాటం చేసినా ఫర్వాలేదు'' అని బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు.

## దేశ చరిత్రలోనే ఇలాంటి కార్యక్రమం జరగలేదు

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా ఇంకా ఎలాంటి పథకాలు అమలు చేయొచ్చో నిర్ణయం తీసుకుంటాం. దేశ చరిత్రలోనే ఇలాంటి కార్యక్రమం జరగలేదు. ప్రజలతో మమేకమై సర్వే చేయడం దేశంలో ఇదే తొలిసారి. ఐదు ప్రశ్నలతో వివరాలు సేకరించి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేస్తారు. ప్రభుత్వ పథకాలు నచ్చితే 82960 82960కి మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. వివక్ష, లంచాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పథకాల కోసం జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగేవారు. గతంలో జన్మభూమి కమిటీ అనుమతి లేనిదే పథకాలు వచ్చేవి కావు అని తెలిపారు. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో టీడీపీ క్లోజ్ అన్నారు. చంద్రబాబును ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉంటే వారి పేర్లు చెప్పాలి? చంద్రబాబు పేరు చెబితే ఒక్క సంక్షేమ పథకమైనా గుర్తొస్తుందా?. కేరళలో విద్య బాగుంటుందని గతంలో చెప్పుకునేవారు. ఇప్పుడు దేశమంతా ఏపీ గురించి చెప్పుకుంటున్నారు. జనసేన ఒక సెలబ్రిటీ పార్టీ. జనసేనను మేము రాజకీయ పార్టీగా భావించడం లేదు అంటూ కామెంట్స్ చేశారు.

## జగన్‌ని ఎవరూ నమ్మడం లేదు

అమరావతి, ఏప్రిల 7 (మనం న్యూస్): జనం నమ్మట్లేదనే ''జగన్ మారీచ జిత్తులు'' మళ్లీ ప్రారంభం అయ్యాయని విమర్శించారు టీడీపీ నేత యనమల. దేశంలోనే జగన్ అంత ఫెయిల్యూర్ సీఎం ఎక్కడా లేడు. సొంతపార్టీలోనే అంతర్గత తిరుగుబాట్లతో దిక్కుతోచని స్థితిలో జగన్ ఉన్నారు. ఏపీ పంజాబ్‌లా మారిందనే ప్రధాని మోదీ వ్యాఖ్యలే దీనికి నిదర్శనం. రామరాజ్యం కన్నా రాక్షస రాజ్యంపైనే జగన్‌కు మోజెక్కువ. అందుకే ఒంటిమిట్ట రాములోరి కల్యాణానికి ఎగ్గొట్టాడు. జాబ్ కేలండర్‌కు పట్టిన గతే జగన్ వెల్ఫేర్ కేలండర్‌కు పడుతుంది. జగన్ బటన్ నొక్కుడును జనం నమ్మట్లేదు. తనను నమ్మట్లేదనే విషయం జగన్ రెడ్డికీ తెలిసిపోయింది. జగన్ చెప్పే డీబీటీ లబ్ధి పొందే వర్గాలతో సహా అందరిలోనూ ఆగ్రహ జ్వాలలే. నాలుగేళ్లలో మున్నెన్నడూ లేనంతగా జీఎస్‌డీపీ మైనస్ 1.8 శాతానికి దిగజారింది. ఆంధ్రప్రదేశ్ ను అప్పుల్లో ముంచేశారు. ఏపీ అప్పులు రూ 12.50 లక్షల కోట్లకు చేరాయి. లక్షల కోట్ల అప్పులు చేసి కూడా ఎందుకిన్ని వైఫల్యాలు..?ప్రజలకు జవాబివ్వాల్సిన బాధ్యత జగన్ రెడ్డిదే. ఎక్సైజ్ రాబడి ప్రభుత్వాదాయం కిందకు రాదనడం హాస్యాస్పదం. ఆదాయం కాకపోతే, బడ్జెట్ బుక్స్‌లో రాబడి కాలమ్స్‌లో ఎందుకు చూపిస్తున్నావ్..? జగన్ ప్రభుత్వాన్నే కాదు, ఏపిలో ప్రతిఒక్కరినీ అప్పుల ఊబిలోకి నెట్టాడని తీవ్రంగా మండిపడ్డారు యనమల రామకృష్ణుడు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ



తిరుమల, ఏప్రిల్ 7, మనం న్యూస్: శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ.ముందుగా ద్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్న అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ఢిల్లీ కి వెళ్ళుటకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి తిరుగుపయణం అయ్యారు. మంత్రి వెంట మాజీ టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కిరణ్ రాకతో బిజెపి బలోపేతం

### రాజంపేట బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి



మదనపల్లి , ఏప్రిల్ 7, మనం న్యూస్ ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాకతో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో మరింత బలోపేతం అవుతుందని రాజంపేట బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏ వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆధ్వర్యంలో కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కిరణ్ రాకను ఆంధ్రప్రదేశ్లో బిజెపి నాయకులు స్వాగతిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి పాలన దక్షతలో ఎంతో సమర్థవంతంగా పేరు తెచ్చుకున్నారన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి పాలన అనుభవాలు భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు భారతీయ జనతా పార్టీలో చేరినందుకు, డాక్టర్ సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ తరపున హృదయపూర్వక స్వాగతం తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరడం వల్ల ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని,ముఖ్యంగా రాజంపేట పార్లమెంట్లో భారతీయ జనతా పార్టీ బలోపేతం అవుతుందని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి బిజెపిలో చేరిన కిరణ్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర దేశ అభివృద్ధి నీ కోరుకునే వాళ్లందరూ త్వరలోనే పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు డాక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు.

## కాణిపాక ఆలయంలో భక్తులకు నామ మాత్రమే ఆలయ వసతులు



కాణిపాకం, ఏప్రిల్ 7, మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో భక్తులు కు కాళ్లు కాలుతున్నాయి ఉదయం 10 గంటలనుండి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్న నేపథ్యంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు బయట కాళ్లు మంటలు అధికమై కాళ్లు బొబ్బలెక్కిపోతున్నాయి అయినా ఆలయంలోని అధికారులు ఆదాయమే పరమావధిగా భావించి భక్తుల సౌకర్యాన్ని పక్కన పెట్టారు ప్రతి ఏటా కోట్లాది రూపాయలు భక్తుల నుండి ఆదాయం ఆశిస్తున్న భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం నామమాత్రంగా ఉన్నాయి వేసవికాలం వస్తే అన్ని దేవాలయాల వద్ద పరిసర ప్రాంతాల్లో సాలువ పందేలు వేయడం ఆనవాయితీగా వస్తుంది అయితే కాణిపాకం లో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది గత ఈవోల పరిపాలనలో ఫిబ్రవరి చివరి నుండి జూన్ మొదటి వారం వరకు చదువు పందేలు వేసి భక్తులకు సౌకర్యం కల్పించేవారు అయితే గతంలో ఈవో బాధ్యతలు తీసుకున్నప్పుడు కూల్ పెయింట్ పేరుతో నామమాత్రంగా వేశారు తిరిగి ఈ ఏడాది ఆ పెయింట్ కూడా లేకుండా భక్తులకు వసతులు కల్పించలేదు ఈ విషయమై కొంతమంది భక్తులు నేరుగాని విమర్శలు సంధిస్తున్నారు ఇతర ఆలయాల్లో 10 గంటల నుండి సాయంత్రం వరకు నీటి ట్యాంకర్ల ద్వారా పరిసర ప్రాంతాలను నీటితో తడుపుతున్నారు ఇక్కడ సౌకర్యం ఉన్న నీటి ట్యాంకరుతో తడిపిన దాఖలాలు లేవు దీంతో చంటి బిడ్డలు మహిళలు వృద్ధులు ఎండలో కాళ్లు బొబ్బలక్కేలా స్వామివారి దర్శనానికి వెళ్తున్నారు వృద్ధులైతే క్యూ లైన్ లో సొమ్మసిల్లి పడిపోతున్నారు భక్తుల నుండి ఆర్జిత సేవలు టిక్కెట్ల రూపంలో లచ్చర్లది రూపాయలు రోజుల్లో వసూలు చేసే అధికారులు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు

## కాటూరి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం



బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 7, మనం న్యూస్: మండలంలో కాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమంతట ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం లాంచింగ్ కార్యక్రమంలో భాగంగా కాటూరు గ్రామంలో మన ఎం.పీ.టీ.సీ. రవి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమ రావు డాక్టర్ మాధవి లత ,దివాకర్, పంచాయతీ కార్యదర్శి కే ము నెమ్మ ,, సూపర్వైజర్స్ సుబ్రహ్మణ్యం, మమత , పద్మావతమ్మ , ఫ్యామిలీ కాన్సెప్ట్ సిబ్బంది మరియు ఆషా, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నప్రసాదాల తయారీకి మిల్లర్ల నుంచి బియ్యం సేకరించే ఆలోచన


## డయల్ యువర్ ఈవోలో ఏవీ ధర్మారెడ్డి

తిరుమల, ఏప్రిల్ 7, మనం న్యూస్: తిరుమలలోని మాతృశ్రీ వెంగమాంబ భవనంలో భక్తులకు అందించే అన్నప్రసాదాల నాణ్యత మరింత పెంచడానికి గతంలో లాగే మిల్లర్ల నుంచి బియ్యం సేకరించాలని ఆలోచిస్తున్నామని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. ప్రస్తుతం టెండర్ల ద్వారా బియ్యం సేకరిస్తున్నామని చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో భక్తులతోను, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఇవి.

తిరుమలలో వేసవి ఏర్పాట్లు ......

వేసవి సెలవుల్లో తిరుమల శ్రీవారి దర్శనార్థం విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టాం.– ఏప్రిల్ 15 నుండి జూలై 15వ తేదీ వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, రూ.300/ఋా దర్శన టికెట్లను టిటిడి బోర్డు తగ్గించింది. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించడం కోసమే ఈ నిర్ణయం తీసుకుంది.– తిరుమలలో దాదాపు 7400 గదులు, 4 పిఏసిలు ఉన్నాయి. వీటిలో 40 వేల మందికి సరిపడా వసతి అందుబాటులో ఉంది. దాదాపు 85 శాతం గదులు సామాన్య భక్తుల కోసమే కేటాయిస్తున్నాం.– తిరుమలలో ఆన్లైన్లో గదులు బుక్ చేసుకున్న వారు స్వయంగా వచ్చి ఏఆర్పి కౌంటర్లో స్కానింగ్ చేసుకోవాలి. వారికి గది కేటాయించినట్టుగా మెసేజ్ వచ్చిన తర్వాత సంబంధిత సబ్ ఆఫీసుకు వెళ్లి గదులు పొందాలి. ఇతరులు ఎవరు వచ్చినా గదులు పొందలేరు.– నిర్ణీత సమయం(రెండు గంటల) లోపు సంబంధిత భక్తుడు గది తీసుకోకపోతే కాలపరిమితి ముగుస్తుంది. గదికి చెల్లించిన అద్దె తిరిగి ఇవ్వబడదు. కాషన్ డిపాజిట్ మాత్రమే తిరిగి చెల్లించడం జరుగుతుంది.– గదుల కేటాయింపులో జరుగుతున్న అవకతవకలను దృష్టిలో ఉంచుకుని, మధ్యవర్తులను, దళారీలను కట్టడి చేసి భక్తులకు గదులు అందుబాటులో ఉంచేందుకు వీలుగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ప్రవేశపెట్టడం జరిగింది.– భక్తులు గదులు పొందే సమయంలో వారి ఫొటోను పొందుపరుచుకొని, తిరిగి గది ఖాళీ చేసే సమయంలో ఆ ఫొటోను సరిచూసుకొని మాత్రమే కాషన్ డిపాజిట్ ఇవ్వడం జరుగుతుంది.– ఈ విధానం వల్ల గదులు త్వరగా ఖాళీ అవడమే గాక, భక్తులకు గతంలో కంటే మరిన్ని ఎక్కువ గదులు కేటాయించే అవకాశం కలుగుతోంది. క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో భక్తులకు అసౌకర్యం కలగకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు, అల్పాహారం, వైద్య సౌకర్యాలను అందిస్తున్నాం. ఆలయ మాడ వీధుల్లో భక్తులకు ఎండ వేడి నుండి ఉపశమనం కల్పించేందుకు చలువపందిళ్లు, చలువసున్నం, కార్పెట్లు వేశాం. నారాయణగిరి ఉద్యానవనాలు, ఆలయ పరిసరాల్లో భక్తులు సేద తీరేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటుచేశాం.– మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, పాత అన్నదానం కాంప్లెక్స్తో పాటు ఇతర ముఖ్య ప్రాంతాల్లో అన్నప్రసాదాలు ఏర్పాటు చేస్తాం. అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో జలప్రసాద కేంద్రాల ద్వారా భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతాం. మరింత మెరుగ్గా పారిశుద్ధ్య ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రధాన కల్యాణకట్ట, మినీ కల్యాణకట్టల్లో నిరంతరాయంగా





భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేశాం. భక్తులకు కొరత లేకుండా తగినన్ని లడ్డూలు నిల్వ చేసేందుకు చర్యలు తీసుకున్నాం. టిటిడి విజిలెన్స్, పోలీసుల సమన్వయంతో భక్తులకు పార్కింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాం. భక్తుల రద్దీ నేపథ్యంలో వారికి సేవలందించేందుకు దాదాపు 2,500 మంది శ్రీవారి సేవకుల సేవలను వినియోగిస్తున్నాం.– కరోనా కారణంగా 3 సంవత్సరాల తరువాత భక్తుల కోరిక మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రయోగాత్మకంగా అలిపిరి మార్గంలో గాలి గోపురం వద్ద 10 వేలు, శ్రీవారిమెట్టు మార్గంలో 1250వ మెట్టు వద్ద 5 వేల దివ్యదర్శనం టోకెన్లు కేటాయిస్తున్నాం. భక్తులు తమ ఆధార్ కార్డుతో హాజరైతేనే టోకెన్లు జారీ చేయడం జరుగుతుంది.– తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఉచితంగా రవాణా చేసేందుకు దాత ద్వారా 10 నూతన విద్యుత్ ధర్మరథాలను మార్చి 27వ తేదీన తీసుకున్నాం. ఏప్రిల్ 15వ తేదీ తరువాత డీజిల్ బస్సుల స్థానంలో ఈ బస్సులు భక్తులకు అందుబాటులోకి వస్తాయి.– తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో ఏప్రిల్ 29 నుండి మే 1వ తేదీ వరకు శ్రీ పద్మావతి శ్రీనివాస పరిణయోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం.

# చిత్తూరు నుండి చెన్నైకి రైలు సౌకర్యం కల్పించాలని వినతి

చిత్తూరు, ఏప్రిల్ 7, మనం న్యూస్ : జిల్లా కేంద్రమైన చిత్తూరు నుండి చెన్నైకి రైలు సౌకర్యం కల్పించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, అండమాన్ నికోబార్ పార్టీ ఇంచార్జ్ వై. సత్యకుమార్ కు చిత్తూరు జిల్లా బిజెపి నాయకులు వినతి చేశారు. చిత్తూరు జిల్లా కేంద్రం నుండి దగ్గరలో ఉన్న నగరం చెన్నై, జిల్లా ప్రజలు తమ అవసరాలకు అనగా తాము పండించిన పంటలు అమ్మకోవడానికి, రోజు వారీ కూలిపనులకు, ఉద్యోగాలు చేయడానికి, పేరెన్నికగన్న హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోవడానికి చెన్నై వెళ్తూ, వస్తూ వుంటాడు. (160 కి.మీ.) కానీ సామాన్య ప్రజలు దిగువ, మధ్య తరగతి పేద ప్రజలు తాము ఎక్కడికైనా వెళ్ళడానికి రైలు ప్రయాణాన్నిఅనుకుంటారు. ఎందుకంటే టికెట్ ధర తక్కువ కావున ప్రస్తుతం చెన్నై నుండి చిత్తూరు జిల్లా కేంద్రానికి డైరెక్ట్ రైలు లేదు. కావున క్రింది రైలు వసతిని మంజూరు చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ, చిత్తూరు కోరుచున్నాది. గతంలో 2020లో కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ మంజూరు చేసిన రైలు : చెన్నై నుండి మదనపల్లి వరకు ప్రస్తుతం అమలులో లేదు. పునః ప్రారంభించవలసినదిగా కోరడమైనది. చెన్నై బీచ్ నుండి వేలూరు రోడ్డు వరకు నడుస్తున్న రైలును చిత్తూరు వరకు పొడిగించవలసిందిగా కోరడమైనది. రైలు నెంబరు 16733, 12003, 16778, 12889, 12868 రైళ్ళు చిత్తూరు మీదుగా రామేశ్వరం, యశ్వంతపూర్, పాండిచేరి ప్రాంతాలకు వెళ్తున్నప్పటికీ చిత్తూరులో విలవడంలేదు. స్టాపింగ్ ఉత్తర్వులను కోరడమైనది. చిత్తూరు రైల్వే స్టేషన్కు సమీపంలో పుత్తూరు నుండి వేలూరు వెళ్ళి రోడ్డు చిత్తూరు నగరం మధ్యలో మోసానిక్,



గ్రౌండు వ వెళ్తుంది. ఇచ్చట గేట్ కూడా వున్నది. అధిక రద్దీగా వున్న ఈ రైల్వే క్రాసింగ్ వద్ద పై ఓవర్ రోడ్ మంజూరు చేయవలసినదిగా కోరడమైనది. ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ వారి వద్ద పరిశీలనలో వున్నదని తెలుగు నెట్ లో బిజెపి నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ కోలా ఆనంద్, ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, ఓబీ సింహాచలం జిల్లా అధ్యక్షులు గురు గణేష్, ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ నువ్వే కావాలి జగన్ కార్యక్రమం

రామకుప్పం, ఏప్రిల్ 7, మనం న్యూస్ : రామకుప్పం మండలం బంధార్లగ్రామపంచాయితీ పరిధిలోని సగినేకుప్పం గ్రామంలో శుక్రవారం వై. ఎస్సార్ పార్టీ నేతలు ఆధ్వర్యంలో మళ్ళీ నువ్వేకావాలి జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల వై. సి. పి అధ్యక్షుడు బాబూరెడ్డి సర్పంచ్ ఆదేశాలతో గడగడపకి వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన పథకాల కరపత్రాలను అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించి 2024 ఎన్నికల్లో మళ్ళీ వై. సి. పి ప్రభుత్వం గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమం వై. సి. పి పంచాయితీ నేతలు రవిచంద్రారెడ్డి ఎస్. ఎం సుబ్రహ్మణ్యం తిమ్మారెడ్డి వేణుగోపాలురెడ్డి సుబ్రహ్మణ్యం నారాయణస్వామీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు

## కుప్పంలో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఆకస్మిక తనిఖీ



కుప్పం, ఏప్రిల్ 7, మనం న్యూస్ : కుప్పం మరియు వి.కోట ఎక్సైజ్ పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ ఈ బి (డి ఎస్ ఈ ఓ ) జిల్లా ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ అధికారిణి శ్రీమతి శ్రీ లక్ష్మి ఈ సందర్భముగా స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ రెండు స్టేషన్ లు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు కనుక అక్రమ మద్యం మరియు అక్రమ ఇసుక రవాణ పై గట్టి నిఘా ఉంచాలని ఎల్లప్పుడు అక్రమ మద్యం మరియు అక్రమ ఇసుక రవాణ నిర్మూలనకు కృషి చేయాలని తెలుపుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించారు. మండలాలలో నాటు సారపై గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. నాటు సార తయారి గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలలో చైతన్యం నింపి వాటి గురించిన పర్యవసానాలను తెలియజేయాలని తెలిపారు. వాహన తనికీ సమమయంలో తగు జాగ్రత్తలతో ఉద్యోగం నిర్వర్తించాలని, ఎటువంటి అలసత్వం వహించిన వారిని ఉపేక్షించేది లేదని తెలియజేసారు. స్టేషన్ పరిసర ప్రాంతాలు అన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పెండింగ్ లో ఉన్న వాహనాలను త్వరగా కేసులను పూర్తి చేసి డిస్పోస్ చేయాలని తెలియజేసారు. స్టేషన్ లోని సెంట్రీ రిజిస్టర్, జనరల్ డైరీ లను పరిశీలించి స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు చేసారు. అనంతరం సరిహద్దు నందు గల ఎస్.ఇ.బి. చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి వాహన తనిఖీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో వి.కోట ఇన్స్పెక్టర్ ప్రసాద్ బాబు, కుప్పం మరియు వి.కోట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంభంకు ఆర్థిక సహాయం



కుప్పం, ఏప్రిల్ 7, మనం న్యూస్ : కుప్పం మండలం అడవి బూదుగూరు పంచాయతీ చెందిన .భవాని , వెంకటేశు కుమార్తె వనిత (14) అదుపు తప్పి బావి లో పడి మరణించినందున తమ కుటుంబానికి ఎమ్మెల్సీ భరత్ చేతులు మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్స్ లక్ష రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు


# పాప విమోచన క్రయధనమే. యేసు సిలువ మరణం

**-భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు**


**-జేసీయం చర్చిలో మూడు గంటల పాటు ప్రత్యేక ఆరాధన**

**- భక్తులకు శీతల పానీయాలు పంపిణీ**

మదనపల్లి , ఏప్రిల్ 7, మనం న్యూస్ క్రైమ్: ఏసుప్రభువు మానవాళి కోసం ఈ లోకంలో నరావతార రూపంలో జన్మించి మానవుల పాపాలను విమోచించడానికి తన ప్రాణాన్ని క్రయ ధనముగా వెచ్చించి ప్రాణాలు



అర్పించడమే యేసు శిలువ మరణం యొక్క ప్రత్యేకత అని మదనపల్లె సిఎస్ఐ జెసియం చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ సునీల్ వరకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చర్చిలో ఉదయం 11:30 గంటలకు గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చర్చిలో భక్తుల సౌకర్యార్థం ఎన్నో వసతులను సమకూర్చారు. దేవుని వాక్యాలను చదువుకొని యేసు సిలువ మరణం యొక్క వృత్తాంతాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఆ భావాలను తెలియపరిచేలా క్రైస్తవ గీతాలను ఆలపించారు. అనంతరం యేసు సిలువపై పలికిన ఏడు మాటలు పై ధ్యానం చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసంగిస్తూ ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకంలోకి నరావతార రూపంలో జన్మించాడని, మానవుల కష్టసుఖాలను తెలుసుకోవడానికి లోకానికి వచ్చాడన్నారు. 30 ఏళ్ల పాటు ఈ లోకంలో మానవ ఆచారాలు, సంప్రదాయాలను పాటించిన ప్రభువైన యేసు తన చివరి మూడున్నర సంవత్సర కాలంలో పాప ప్రక్షాళన నిమిత్తం ఎన్నో స్వస్థత కార్యాలు చేశాడన్నారు. అయితే యూదా సామ్రాజ్యంలో ఏసుప్రభుకు పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేని యూదులు ఆయన ను ఎలాగైనా చంపాలని పన్నాగం పన్నినట్లు వివరించారు. ఆ కోవలో యేసును బంధించి సిలువకు వేలాడదీసి చంపేయడం మనం చూస్తామన్నారు. అయితే ప్రవచనాల నెరవేర్పు నిమిత్తం ఏసుప్రభు ఈ లోకానికి వచ్చాడని మానవుల పాపాల నిమిత్తం తన తన ప్రాణాన్ని అర్పించినట్లు తెలిపారు. యేసు సిలువపై పలికిన ఏడు మాటలలో ఎంతో మర్మం దాగి ఉందని దానిని పరిగణలోకి తీసుకొని మన జీవితాలను రక్షణ మార్గంలో నడిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సమాయాత్తం కావాలని వివరించారు ఈ సందర్భంగా డేవిడ్ సంజయ్ కొయర్ బృందం ఆలపించిన ప్రత్యేక



గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపవాసంతో ప్రార్థనలకు వచ్చిన భక్తుల కోసం శీతల పానీయాలను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. మజ్జిగ కూల్ డ్రింక్స్ లను ఉచితంగా అందజేశారు. సుమారు మూడున్నర గంటల పైగా జరిగిన ఈ ప్రత్యేక ఆరాధనకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రభువును భక్తిశ్రద్ధలతో కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జేఈ భక్తవత్సలం, ట్రెజరర్ ఆనంద్ కుమార్, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్వీబీసీ ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం



తిరుమల, ఏప్రిల్ 7, మనం న్యూస్: జంషెడ్ పూర్ కు చెందిన సర్ లాల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ ఎస్వీబీసీ ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం అందించింది.ఆ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర ఈ మేరకు విరాళం చెక్కులను శుక్రవారం తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి ఏర్పాటు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 7, మనం న్యూస్: బడుగుల విజ్ఞానం – సామాజిక న్యాయం – సమానత్వం కొరకు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి అడ్హాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బి.సి, యస్.సి,యస్.టి,మైనారిటీ సోదర, సోదరీమణులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా కుంట్రపాకు సురేంద్రబాబు, ఉపాధ్యక్షులుగా సంజకుల మురళీకృష్ణ, కార్యదర్శిగా పులి శ్రీకాంత్,సహాయ కార్యదర్శిగా యస్.కీర్తన, కోశాధికారిగా జక్కాల బాలకృష్ణ,సభ్యులుగా కోట చంద్రశేఖర్, కైలసాని సాయికుమార్,షేక్ జుంలేషా,కాకి చిన్న అంకయ్య,చెన్నూరు వెంకటేశులు,నెమళ్ళూరు సుబ్రమణ్యాం (బుజ్జి) లగా ఎన్నికైనారు.ఈ కార్యక్రమానికి కాకి హరిబాబు,యం.వడివేలు మొదలియార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి సీనియర్ బి.సి నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## స్కీముల పేరుతో మోసం చేసి ఉడాయించిన ట్రస్టర్డ్ ప్రాఫిట్




చిత్తూరు, ఏప్రిల్ 7, మనం న్యూస్ : నగదు కట్టించుకొని దివాలా తీసిన ట్రస్టెడ్ ప్రాఫిట్ ఆఫీస్, పెట్టుబడును, చీటీలు, గోల్ లోన్ డబ్బులు కట్టించుకుని హుడాయించిన కంపెనీ పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. శుక్రవారం చిత్తూరు ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఆర్ పురం మండలం నెలవై పల్లి చెందిన బాధితుడు గోవింద రాజులు మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని కొంగారెడ్డిపల్లిలో షర్మన్ పాఠశాల ఎదురుగా ఉన్న ట్రస్టడ్ ప్రాఫిట్ ఆఫీస్ గోల్ లోన్ కంపెనీలో 8 లక్షల రూపాయలు నగదును వివిధ స్కీముల్లో జమ చేశానన్నారు. కాజూరు రాంనగర్ చెందిన తోట విజయ్ అనే ప్రతినిధి తన వద్ద నగదు కంపెనీ తరపున కట్టించుకున్నారని, ఏడాదికి 12 శాతం వడ్డీ ఇస్తానని నమ్మించి ఇప్పుడు కంపెనీ దివాలా తీసారన్నారు. తోట విజయ్ ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉందని, చిత్తూరు తిరుపతిలో ఉన్న కంపెనీలు మూతపడ్డాయి అన్నారు. దసరా స్కీము, బంగారు లోన్, చీటీ పేర్లతో సుమారు 30 మంది చిత్తూరు నగరంలో సుమారు 45 లక్షల రూపాయలు జమ చేసి ఉన్నారని తెలిపారు. వారు చెప్పిన మాయ మాటలకు నమ్మి మోసపోయామని, అధికారులు స్పందించి దీనిపై బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో బాధితులు జయ కుమార్, కేశవర్ధన పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిస అవుతున్నారని తెలుగు యువత నిరసన




చిత్తూరు, ఏప్రిల్ 7, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో మత్తుకు యువత బానిస అవుతున్నారని తెలుగు యువత నిరసన చేపట్టింది. శుక్రవారం చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద తెలుగు యువత చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు కాజూరు రాజేష్ , తెలుగు యువత నగర అధ్యక్షులు యువరాజ్, 34 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తెలుగు యువత నగర ఉపాధ్యక్షులు హేమ రాజు నాయుడు లు ప్లే కార్డులతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువత డ్రగ్స్ మత్తులో బానిసలు అవుతున్నారన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందన్నారు. యువత ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి సైనికుల పనిచేస్తామని తెలిపారు. సేవ్ ఆంధ్ర ప్రదేశ్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌస్, విజయ్, రాంప్రసాద్ తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# కాళీయమర్దనాలంకారములో శ్రీకోదండరామస్వామి కటాక్షం

### 8న చక్రస్నానం... 9న పుష్ప యాగం

మదనపల్లి, ఏప్రిల్ 7, మనం న్యూస్ ప్రతినిధి: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం



ఉదయం కాళీయమర్దనాలంకాములో స్వామివారు భక్తులను కనువిందు చేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భజన బృందాల భజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామివారు పురవీధుల్లో విహరించారు.వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటల నుండి స్వపన తిరుమంజనం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్సేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనం పై స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయులు భక్తులు పాల్గొన్నారు.

**ఏప్రిల్ 8న చక్రస్నానం...**

శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**ఏప్రిల్ 9న పుష్పయాగ...**



శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9.00 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.





## జగనన్న మా భవిషత్తు మా నమ్మకం జగనన్న మళ్ళీ రావాలి కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్

కుప్పం, ఏప్రిల్ 7, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీలోని మొదటి వార్డు,రెండవ వార్డు, సామగుటపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్, మళ్లీ మళ్లీ రావాలి జగన్ కావాలి జగన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూమా నమ్మకం నువ్వే జగనన్న- జగనన్నే మా భవిషత్తు కార్యక్రమంలో పాల్గొని గత ప్రభుత్వానికి, ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి తేడాను వివరించి ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న మంచి గురించి తెలియచేసి అలాగే ప్రజా మద్దత్తు పుస్తకంలోని ప్రశ్నలకు ప్రజల సమాధానాన్ని






పూరించారు. నివాసుల అనుమతితో మొబైల్ డోర్ లోగో స్టిక్కర్లను అతికించారు.జనన్నన్న ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు మళ్లీ జగనన్న నుఆశీర్వదించి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని అందుకు మనమందరు కలసి కట్టుగా పనిచేయాలన్నారుఈకార్యక్రమంలో ఎం పిరెడ్డెప్ప, జడ్పీ చైర్మన్ వాసు నియోజకవర్గ పరిశీలకులు మొగశాల రెడ్డప్ప మునిసిపల్ చైర్మన్ డా.సుధీర్ ఎంపిపి అశ్విని మురుగేష్ జడ్పిటిసి సరవన స్థానిక కౌన్సిలర్ జగన్ ఇతర ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ


### సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశకత్వంలోనే రాష్ట్రానికి జాతీయ అవార్డులు

హైదరాబాద్, ఏప్రిల్ 7 (మనం న్యూస్): తెలంగాణలోని పల్లెలకు మరోసారి తొమ్మిది జాతీయ అవార్డులు రావడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ మార్గనిర్దేశకత్వంలో పల్లె ప్రగతికి అవార్డులు దక్కినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ అవార్డుల ప్రకటన అనంతరం మంత్రి ఎర్రబెల్లి స్పందించారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు. ఈ అవార్డుల రావడానికి కృషి చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, డీఆర్డీవోలు, డీపీవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీరాజ్ సిబ్బంది, సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలకు మంత్రి అభినందనలు తెలిపారు.అవార్డులు వచ్చిన గ్రామాలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, రాని గ్రామాలు అవార్డులు తెచ్చుకోవడానికి పట్టుదలతో పని చేయాలని సూచించారు. గతంలోనూ స్వచ్ఛ, పారిశుధ్య, ఇ- పంచాయతీ, ఉత్తమ గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలు, బహిరంగ మల మూత్ర రహిత రాష్ట్రం, ఉత్తమ ఆడిటింగ్ వంటి అంశాలలో అవార్డులు వచ్చాయన్నారు. వందశాతం నల్లాల ద్వారా మంచినీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా, ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా, అనేకానేక అవార్డులు, రివార్డులు వచ్చాయన్నారు.

## కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం

### -రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి

### -ఎంపీని కలిసిన వైసీపీ యువ నాయకులు వలసపల్లి నాగరాజ రెడ్డి, తట్టి నాగరాజ రెడ్డి



మదనపల్లి, ఏప్రిల్ 7, మనం న్యూస్ ప్రతినిధి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి పాటుపడుతున్న కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిను శుక్రవారం విజయవాడలో మదనపల్లికు చెందిన వైసిపి యువ నాయకులు వలసపల్లి నాగరాజ రెడ్డి,తట్టి నాగరాజ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాల పై వీరిద్దరితో ఎంపీ సుదీర్ఘంగా చర్చించారు. వైఎస్ఆర్సిపి బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్క నాయకుడు , కార్యకర్తలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభించేలా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ముఖ్యంగా కార్యకర్తల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధన్యత ఇస్తానని వలసపల్లి నాగరాజరెడ్డి,తట్టి నాగరాజ రెడ్డిలకు ఎంపీ తెలియజేశారు. రానున్న రోజులన్నీ వైసిపి పటిష్టత కోసం కృషి చేస్తూ, మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకుందామని యువ నాయకులతో మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. వీరి వెంట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి కోసం అడ్డదారులు నలుగురిపై కేసు నమోదు

హైదరాబాద్, ఏప్రిల్ 7 (మనం న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి కోసం కొందరు అడ్డదారులు తొక్కారు. ఆసుపత్రుల్లో నకిలీ బిల్లులు రూపొందించి వాటితో దరఖాస్తు చేసుకున్నారు. అనుమానం వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయానికి చెందిన అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మోసం బయటపడింది. సచివాలయంలోని రెవెన్యూ శాఖ అధికారి మూర్తి నెల క్రితం సైఫాబాద్ పోలీసులకు ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. సైఫాబాద్ పోలీసులు ఈ కేసును సీసీఎస్కు బదిలీ చేశారు. సీసీఎస్ అధికారులు.. సీఎం సహాయనిధి అధికారులు పంపించిన పత్రాలన్నింటినీ పరిశీలించారు.

# కేసీఆర్‌ది లిక్కర్, లీకేజీల కుటుంబం

**అవినీతిని ప్రశ్నించిన వారిపై బురదజల్లుతున్నారు**

**కేటీఆర్‌ను తక్షణమే భర్తరఫ్ చేయాలి**

**లీకేజీల ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని జిల్లాల్లో నిరుద్యోగుల మార్చ్**

**టీఎస్పీఎస్సీ అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున నష్టపరిహారం అందించాలి**

**హరీష్‌రావు అంటించుకునేందుకు అగ్గిపెట్టె ఎందుకు దొరకలేదు**

**నాపై ఆరోపణలు నిజమైతే సీపీ రంగనాథ్ మూడు సింహాలపై ప్రమాణం చేయాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్**




కరీంనగర్, ఏప్రిల్ 7 (మనం న్యూస్) : ''సీఎం కేసీఆర్‌ది లిక్కర్, లీకేజీల కుటుంబం.. వారి అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన వారిపైన బురదజల్లుతూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు.. ఎస్సెస్సీ పరీక్షా పత్రాన్ని లీకేజీ చేశామని ఆరోపిస్తున్న పోలీసులు, అసలు పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్‌ను ఎందుకు అనుమతించారు.. అన్ని పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి పంపించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారు..? అసలు హిందీ పేపర్ లీకేజీ అయిందని పేర్కొంటున్న వారు తెలుగు పేపర్ లీకేజీ జరిగిన విషయాన్ని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు..? టీఎస్పీఎస్సీతో పాటు ఎస్సెస్సీ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యుడు కేటీఆరే.. ఆయనను తక్షణమే మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి... ముఖ్యమంత్రి కేసీఆర్ గడీలో నుంచి బయటకు రావాలి.. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాల పట్ల పెదవి విప్పాలి.. టీఎస్పీఎస్సీ పరీక్షా పత్రం లీకు కారణంగా నష్టపోయిన అభ్యర్థులందరికీ లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలి..'' అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జైలు నుంచి విడుదల అయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు సిగ్గుమాలిన రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఎస్సెస్సీ పరీక్ష పత్రం లీకేజీ అని పేర్కొంటున్న వారు అది ఏ విధంగా బయటకు వచ్చిందో.. సెల్ ఫోన్‌లు పరీక్షా కేంద్రంలోకి ఎందుకు పంపించారో..? ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరంగల్ సిపి రంగనాథ్ చేస్తోన్న ఆరోపణలు నిజమైతే మూడు సింహాల మీద ఆయన ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. కొంత మంది పోలీసు అధికారులు అనుసరిస్తోన్న వైఖరి వల్ల కింది స్థాయి అధికారులు, సిబ్బంది అవమానంతో కుంగిపోతున్నారని వ్యాఖ్యానించారు. లీకు వీరులు, లిక్కర్ వీరులు కల్వకుంట్ల కుటుంబమని, టిఎస్పీఎస్సీ పరీక్షా పత్రాలు లీకేజీకి బాధ్యత వహిస్తూ తక్షణమే కెటిఆర్‌ను భర్తరఫ్ చేయాలని సంజయ్ డిమాండ్ చేశారు. తండ్రి తాగి రాజ్యమేలుతున్నాడు, బిడ్డ తాగాలని ప్రోత్సహిస్తోంది.. కొడుకు డ్రగ్స్ మత్తులో తూలుతున్నాడు.. ఇదేవిధంగా కల్వకుంట్ల పాలన సాగుతోందని ఘాటుగా విమర్శించారు. కెటిఆర్‌కు దమ్ముంటే ప్రస్తుతం జరుగుతున్న లీకేజీల వ్యవహారంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తనపై పిడి యాక్టు నమోదు చేయాలని పేర్కొన్న మంత్రి హరీష్‌రావుపై మొదటగా హత్య కేసు నమోదు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన చేసిన అతి ప్రవర్తన వల్ల రాష్ట్రంలోని 14 మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు కల్పించినా బిజెపి ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ అవినీతి పాలనకు వ్యతిరేకంగా యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని, కుటుంబ పాలనకు చరమగీతం పాడి రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్ ఇది ప్రజల నినాదం

- మడకశిరలో నువ్వే మన భవిష్యత్ కు శ్రీకారం
- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర, ఏప్రిల్ 7, మనం న్యూస్: మా నమ్మకం నువ్వే జగన్ ఇది ప్రజల నినాదమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఎలిపారు.మడకశిర నగర పంచాయతీ పరిధిలోని మొదటి వార్డు చీపులేటి గ్రామంలో శుక్రవారం నువ్వే మన భవిష్యత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యేతో పాటు నగరపంచాయతీ చైర్మన్,తదితర ప్రజాప్రతినిధులుకు గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భసంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు చంద్రబాబు పాలనకు నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు తేడాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల మద్దతు కోరేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.వైసిపి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నతీరు బాగుందా? జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ఉండాలని కోరేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఏపీలో 1.60 కోట్లు కుటుంబాలను వైసిపి కి సంబందించిన గృహసారతులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు అలపడమే ప్రధాన లక్ష్యంగా జగనన్నే మా భవిష్యత్ మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం టెక్సిండెనన్నారు.2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టిడిపి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేకపోయినా విషయం తెల్సిందేనన్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు వస్తాయని తెలిసి చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి తనయుడు లోకేష్ బాబుతో బోగస్ పాదయాత్ర చేయ స్తున్నాడని ఆయన విరుచుకు పడ్డారు.



భవిష్యత్ తరాలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలన్న తపనతోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాటుపడుతున్నారని అందుకే మరొక్కసారి సిఎం గా జగన్మోహన్ రెడ్డిని దీవించేందుకు అన్నివర్గాల ప్రజలు సిద్దమైన విషయం తెల్సిందేనన్నారు.జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ స్టిక్కర్ లను అంటించడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మీనరసమ్మ తనయుడు జయరాజు, వైస్ చైర్మన్ రామచంద్రా రెడ్డి ఎంపిపి కవిత సత్యనారాయణ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ప్రియాంక, కౌన్సిలర్లు సుభద్రనాగేంద్ర, దాసన్న తదితరులు వైసిపి శ్రేణులు గృహ సారతులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించిన

- ఎంపిపి రమణారెడ్డి



నల్లచెరువు, ఏప్రిల్ 7, (మనం న్యూస్): నల్లచెరువు మండలం తలమర్ల వాండ్లపల్లి గ్రామపంచాయతీలో జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గృహసారధులు సచివాలయం కన్వీనర్ల తో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వారికి ప్రభుత్వం నుండి వచ్చిన వివిధ సంక్షేమ పథకాలను వివరించి వారికి అవగాహన కల్పించిన అనంతరం లబ్ధిదారుల అనుమతితో వారి ఇంటి తలుపులకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబందించిన స్టిక్కర్ల ను అతికించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ గృహసారధులు కన్వీనర్లు కలిసి సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, కదిరి సోషల్ మీడియా కో కన్వీనర్ సూర్య శేఖర్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ రాజశేఖర్, శివశంకర్ రెడ్డి,ఆకుల శ్రీనివాసులు, మణికంఠ, చిన్నపల్లి హరి,రామకృష్ణ, పురుషోత్తం నరేంద్ర,మంచి నాగార్జున, ఆకుల పతి, వాలంటీర్లు గృహ సారధులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాసెసింగ్ యూనిట్


- నారా లోకేష్



గార్లదిన్నె, ఏప్రిల్ 7, మనం న్యూస్: శుక్రవారం నారా లోకేష్ గారి యువగళం పాదయాత్ర 800 కి.మీ.ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చీనీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతామని లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందని అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కిష్టయ్య తెలిపారు.

## అన్నయ్యలా అండగా నిలుస్తా..చదివిస్తా,

- కూలిపనులు చేస్తున్న ఆడపిల్లలకి నారా లోకేష్ భరోసా





కూడేరు, ఏప్రిల్ 7, (మనం న్యూస్): మండల కేంద్రం సమీపంలోని శుక్రవారం నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్రలో భాగంగా కమ్మూరు గ్రామం నందు కూల్ డ్రింక్ షాప్ పనిచేస్తున్న అమ్మాయిలను చూసి అడిగి తెలుసుకున్నాడు. ఆ నిరుపేద తండ్రికి ముగ్గురు అమ్మాయిలు. పెద్దమ్మాయిని చదివిస్తున్నాడు. మిగిలిన ఇద్దరు పిల్లలు చదువు మానేసి తండ్రితోపాటే కూలీ పనులకి వెళ్లడం, కూల్ డ్రింక్స్ షాప్ నిర్వహించడంలో చేదోడుగా ఉంటున్నారు. మండే ఎండల్లో ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం, కమ్మూరు గ్రామానికి చెందిన పనకచర్ల రామలింగం జీవనపోరాటం ఇది. యువగళం పాదయాత్రలో రామలింగం కుటుంబం నారా లోకేష్ గారిని కలిశారు. పెద్ద బిడ్డ ఇంజనీరింగ్ చదువుతోందని, మిగిలిన ఇద్దరినీ చదివించే స్థోమత లేకపోవడంతో తనతోపాటు కూలీ పనులకి, జ్యూస్ షాపులో పనికి వస్తున్నారని రామలింగం లోకేష్ వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. నేను మీకు అన్నలా అండగా ఉండి చదివిస్తానంటూ లోకేష్ భరోసా ఇవ్వడంతో అమ్మాయిలు లిఖిత, గౌరీల ఆనందంతో ఎగిరి గంతేశారు. తన దృష్టికి వచ్చిన సమస్య అయినా, సహాయం అయినా నారా లోకేష్ అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు.

# అందని ద్రాక్షలా గ్రామీణ వైద్యం...

- కొరవడిన ఉన్నత వైద్యాధికారుల పర్యవేక్షణ
- విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తున్న క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు

ఆత్మకూరు, ఏప్రిల్ 7, మనం న్యూస్ : ఉన్నత వైద్యాధికారుల నిర్లక్ష్యం కొరవడంతో మండలంలోని గ్రామస్థాయి వైద్యాధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. మరి కొంతమంది సిబ్బంది ఆడింది ఆట పాడింది పాటగా మారింది విధులకు ఎప్పుడు వస్తారో వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. మండల పరిధిలోని ఆత్మకూరు పీ యలేరు, తలుపురు బి యలేరు,గోరుదిండ్ల ముట్టల, తోపుదుర్తి లలో ప్రభుత్వాలు నిర్మించారు. తలపూరు, బి యలేరు ఆరోగ్య ఉప కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి. అయితే ప్రభువు అధి కారులు అధ్యభవనాలు ఒక్కో ఒకరు లేదా ఇద్దరు ఆరోగ్య కార్యకర్తలను ఏర్పాటు చేశారు ప్రజలకు వైద్యం అందించాలని ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. రాష్ట ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంది. కేంద్రాలకు అవసరమైన వైద్య పరికరాలు మందులను ఏర్పాటు చేశారు. ఏ సీజన్లో ఏ వ్యాధులు వస్తాయో వాటిపై ప్రజలకు అవగాహన సర్వరోగ అలా బారిన పడిన వారికి, గర్భిణీలకు బాలిం తలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలి. అయితే క్షేత్రస్థాయిలో ఉండా ల్సిన సిబ్బంది పట్టణ కేంద్రాలలో కాపురాలు ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజలకు వైద్యం అందించడంలో పూర్తిస్థాయిలో విఫలమవు తున్నారు. దీంతో ప్రభుత్వం ఇంటింటి వైద్యం అన్న నీరుగారి పోతుంది రోగులు అనేక ఇబ్బందులు చవి చూడాల్సి




వస్తుంది. రోగాల బారిన పడితే వైద్యం కోసం పట్టణ ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. వేల రూపా యలు ఖర్చు చేసి పట్టణ ముకు వెళ్లి వైద్యం చేయించుకుంటు న్నామని రోగులు వాపోతు న్నారు. మండల స్థాయి ఉన్నత వైద్యాధి కారులతో పలుమార్లు వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోప ణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు గ్రామాలలో పర్యటించి ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యం సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు.

# అక్రమ అరెస్టులను ఆపాలి

ఆత్మకూరు, ఏప్రిల్ 7, మనం న్యూస్ : ప్రతిపక్ష పార్టీ టిడిపి నాయకులపై పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణ మోహన్ చౌదరి అన్నారు టిడిపి నాయకుడు బండి పరుశురాం అరెస్టు నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ బండి పరుశురాం ఎటువంటి తప్పు చేయకున్నా అధికార పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులపై అసభ్యకర పోస్టులు పెడుతున్నాడని ఆరోపిస్తూ పోలీసులతో అరెస్టు చేయించారు సిఐ మోహన్ కృష్ణ అరెస్టు చేసి బండి పరిశ్రమను అనంతపురం కు తరలించారు పోలీసులు ఇలా చేయడం సమంజసం కాదని టిడిపి నాయకులు ఆరోపించారు. తప్పు చేసిన వైసిపి నాయకులు పై మేము ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఇప్పుడు అత్యుత్సాహం చూపుతున్నారని పోలీసులపై మండిపడ్డారు. వేరొక ప్రాంతానికి చెందిన వ్యక్తి హరిహర కృష్ణారెడ్డి జిల్లా కేంద్రముకు వచ్చి అసభ్యకర పదజాలం వాడినప్పుడు పోలీస్ యంత్రాంగం ఏం చేసిందని విమర్శించారు. పరుశురాముని విడుదల చేసే వరకు ఆందోళ విరమించమని భీష్మించి



కూర్చున్నారు ఆపాలని పోలీసులు హెచ్చరించిన ససేమిరా అనడంతో పోలీసులు ఉన్నతాధికారులకు తెలియజేశారు. వారి ఆదేశాల మేరకు ఆందోళనకారులని బలవంతంగా అరెస్టులు చేసి విడుదల చేశారు మండల టిడిపి నాయకులు నాయి బ్రాహ్మణ ఆనందు కందుల ఓబుల పతి హక్కులన్నా రామదాసు నరసింహులు, హనుమప్ప చౌదరి కొండారెడ్డి సుధాకర్ రెడ్డి ఉమాపతి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఫ్యామిలీ వైద్యసేవలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం, ఏప్రిల్ 7, మనం న్యూస్: మండలకేంద్రమైన అమరాపురం ప్రథమీక ఆరోగ్యకేంద్రంలో గురువారం వైఎస్ఆర్ ఫ్యామిలీ వైద్య సేవలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాడు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభిస్తే నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఫ్యామిలీ వైద్య సేవలు పథకం ప్రారంభించి యావత్ భారత దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బి.నళిని,డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ మంజు వాణి,స్థానిక వైద్యుడు మనోహర్ నాయక్, ఎంపిపి ఈరన్న,



జడ్పీటీసీ స్వారక్కమూర్తి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ప్రజాప్రతినిధులు, వైసిపి శ్రేణులు, ఆరోగ్య సిబ్బంది,104 సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 7, మనం న్యూస్: పట్టణ ఆరోగ్య కేంద్రము బుక్కరాయ సముద్రం నందు ''ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్బంగా సిబ్బంది అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య దినోత్సవాన్ని అందరికీ ఆరోగ్యం అనే సూక్తితో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ దృష్టి సారించింది .ఆరోగ్య సమస్యలపై అవ గాహన పెంచడానికి, ఆరోగ్య ఫలితాలను మెరు గుపరచడానికి సానుకూల చర్యను ప్రోత్స హించడానికి ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తుంది. ప్రపంచ ఆరోగ్యానికి సంబం. దించి న విభిన్న సవాళ్లు, అవకాశాలు హైలెట్ చేస్తుంది. ఆరోగ్య సమస్యలు ప్రభుత్వాలు మరియు వ్యక్తులను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా ఆరోగ్య సమానత్వాన్ని అభివృద్ధి చేయడంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ప్రపంచంలోనే 5 ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించింది అవి ఏమనగా 1. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు 2. అంటు వ్యాధులు 3. తల్లి, పిల్లల ఆరోగ్యం .4. పర్యా వరణ ప్రమాదాలు. 5 యూనివర్సల్ హెల్త్




కవరేజ్. ఈ ఆరోగ్య సమస్యలన్నీ ప్రపంచ వ్యాప్తంగా చాలా ముఖ్య మైనవి కాబట్టి ఆరోగ్య సిబ్బంది వీటికి అనుకూలంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి సేవ చేస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్సంస్థ చెప్పినట్టుగా కార్యాచరణ రూపొందించు కోవాల్సిందిగా వైద్యాధికారి సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్వాతి లక్ష్మి పీహెచ్ఎన్ చెన్నమ్మ సూపర్వైజర్లు ఈశ్వరమ్మ ఫార్మసిస్ట్ భాష ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు క్షేత్రస్థాయి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రత్నగిరి కొల్లాపురి మహాలక్ష్మీ హారతి ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే వక్కలిగా చైర్మన్‌లు

మడకశిర, ఏప్రిల్ 7, మనం న్యూస్: రొళ్ల మండలం,హనుమంతనపల్లి గ్రామంలో సింగల్ విండో మాజీ డైరెక్టర్,టిడిపి సీనియర్ నాయ కుడు రామన్న నిర్వహించిన శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి హారతి మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న, రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ వీఎం పాండురంగప్ప తదితరులు,టిడిపి శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మ వారి పూజలో పాల్గొని పూజలను జరిపించారు. మహామంగళ హారతి,తీర్ధ ప్రసాదా స్వీకరిం చారు. అనంతరం రామన్న నివాసంలో ఏర్పాటు చేసిన హారతి ఉత్సవం విందు భోజన కార్య క్రమంలో పాల్గొన్నారు.తమ ఆహ్వానం మన్నించి తమ నివాసంలో జరుపుకున్న అమ్మవారి హారతి ఉత్సవంలో పాల్గొన్న అథితులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమ కిట్లను గృహసారథులకు అందించిన సర్పంచ్



గోరంట్ల, ఏప్రిల్ 7, మనం న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ ఆదేశాల మేరకు మండల పరిధిలో పలు పంచాయితీలలో ఆ పంచాయతీల సర్పంచులు గృహసారధులు సచివాలయం కన్వీనర్ల తో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వారికి ప్రభుత్వం నుండి వచ్చిన వివిధ సంక్షేమ పథకాలను వివరించి వారికి అవగాహన కల్పించిన అనంతరం లబ్ధిదారుల అనుమతితో వారి ఇంటి తలుపులకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబందించిన స్టిక్కర్ల ను అతికించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని పట్టణ రెండవ సచివాలయం పరిధిలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

**కార్యక్రమ కిట్లను గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్**

సర్పంచ్ సరోజ నాగేనాయక్ కార్యక్రమానికి సంబంధించిన కిట్లను గృహసారథులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సోమశేఖర, ఆర్యవైశ్య నాయకులు సుకుమార్ గుప్తా సచివాలయ కన్వీనర్లు గిరి శేఖర్ రెడ్డి, చలపతి నాయక్ ,ఖాన్ బ్రదర్స్, వార్డు మెంబర్లు ,వాలంటీర్లు, గృహ సారథులు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు

## ఆరోగ్యాలపై ప్రజల యొక్క అవగాహన మరింత పెంచుకోవాలి

- జిల్లా అంధత్వ నివారణ రిటైర్డ్ అధికారి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. నరసింహులు



ధర్మవరం, ఏప్రిల్ 7, మనం న్యూస్: ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల చక్కటి అవగాహన కల్పించు కున్నప్పుడే సుఖవంతమైన ఆరోగ్యంతో పాటు చక్కటి జీవితాన్ని పొంద గలుగుతారని జిల్లా అందత్వ నివారణ రిటైర్డ్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో మధు కంటి వైద్యశాలలో ప్రపంచ ఆరోగ్య వజ్రోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహులు పలు విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రజల చేతుల్లోనే ఉందని, అనారోగ్యంగా ఉన్నప్పుడే ముందుగా గుర్తించి, వైద్యుల సలహాలతో వైద్య చికిత్సలను అందించుకోవాలని తెలిపారు. శారీరక, మానసిక, సామాజికంగా ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. సమతుల్యమైన ఆహారమును తీసుకోవాలని, శారీరక శ్రమ ఉండాలని, ఆరోగ్యానికి నడవడిక కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. దురాలవాట్లకు దూరంగా ఉండాలని, చక్కటి జీవనశైలిని అనుసరించాలని వారు తెలిపారు. ఆరోగ్యం కొరకు రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని, ప్రజలకు ఆరోగ్యం పై ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఇందుకు ఉదాహరణ కరోనా అని చెప్పవచ్చును వారు తెలిపారు. ప్రభుత్వాలు కూడా ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు తెలిపారు. ప్రజల కొరకు ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల యొక్క సలహా, సూచనలు తప్పనిసరిగా పాటించాలని, సొంత వైద్యం చేసుకుంటే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని వారు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వైద్యం విషయంలో అనేక సలహాలు సూచనలను ప్రభుత్వ వైద్య అధికారులకు ద్వారా కృషి చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## రవి కృప గ్రూపు సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



కూడేరు, ఏప్రిల్ 7, (మనం న్యూస్): కూడేరు. దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ జోడలింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా. పారువేట ఉత్సవాల్లో శుక్రవారం రవి కృప గ్రూప్ సంస్థలు. అధినేత వన్నూరప్ప బట్టా జనార్ధన్ నాయుడు ఎం ఈశ్వరయ్య.ల ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రవి.కృప గ్రూప్,సంస్థల. అధినేత పొడపాటి వన్నూరప్ప. ముత్యాల నాయుడు .లు. మాట్లాడుతూ.వివిధ.ప్రాంతాలు నుంచి వచ్చే భక్తులు వేలాదిగా తరలిరావడంతో భక్తుల సౌకర్యార్థం వారికి.అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రతి ఏటా. అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికృప సంస్థల అధినేత పి రామానాయుడు. కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలిగేట్. వడ్ల ఆంజనేయులు. కాంగ్రెస్ మండల కన్వీనర్ నారాయణస్వామి యాదవ్. కాంగ్రెస్. మహిళ అధ్యక్షురాలు.వి జానకమ్మ. నాయకులు పరంధామ లక్ష్మన్న .చిరు. తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు ఎస్సీ కాలనీలో ఘనంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జి వై.ప్రణయ్ రెడ్డి



కూడేరు, ఏప్రిల్ 7, (మనం న్యూస్): కూడేరు మండల కేంద్రంలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జి వై.ప్రణయ్ రెడ్డి, మండల ఎంపీపీ నారా యణరెడ్డి, జడ్పిటిసి భర్త హరీష్ పాల్గొని ప్రతి గడప గడపకు తిరుగుతూ 'జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రతి గడపకు చేరుతున్నా యా, మీకు ఈ ప్రభుత్వం నుంచి మేలు జరిగిందా,ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయాఅని తెలుసుకుంటూప్రతిఇంటియజమాని మద్దతుతో మా నమ్మకం నువ్వే జగన్,పేరుతో ఉన్న స్టికర్ ని వారి నివాస గృహము నకు వారి మొబైల్ ఫోన్ కు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ జెల్లీపల్లి దేవేంద్ర, వైయస్సార్ పార్టీ సచి వాలయ కన్వీనర్లు, స్థానిక ఎంపీటీసీ వెంకటలక్ష్మి, శంకర్ నాయక్, విజయ భాస్కర్ రెడ్డి, దేవరాజ్,మండల వైఎస్ఆర్సీపీ నాయకులు రామదుర్గం కిష్టప్ప, కొండ పల్లి రాజశేఖర్, శ్రీకాంత్, వేణు, డీలర్ రమేష్ నాయక్, ఎర్రి నాగప్ప, రాజు, మాజీ ఎంపీటీసీసంగప్ప, పాపన్న వారి రామాంజి, వేణు, కార్యకర్తలు,వాలంటీర్స్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## భక్త కనకదాస సమస్మరణ సభ



తిరుపతి, ఏప్రిల్ 7, మనం న్యూస్ ప్రెస్ క్లబ్ : తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ దాస శ్రేష్ట ప్రాజెక్టు విషేషాదికారులు ఆనందాచార్యులు స్వామి ద్వారా శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ప్రియ భక్తుడు శ్రీ దాస శ్రేష్ట భక్త కనకదాస సమస్మరణ సభ తిరుపతి అన్నమాచార్య కళా ప్రాంగణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనందాచార్యులు స్వామివారు శ్రీ భక్త కనకదాస చరిత్ర గురించి మాట్లాడారు కన్నడలో ఆయన కీర్తనలు స్మరించారు. ఈ సందర్భంగా కర్ణాటక కురబ సంఘం ప్రెసిడెంట్ ఎం కృష్ణప్ప వైస్ ప్రెసిడెంట్ దేవరాజ్ మరియు ఆంధ్రప్రదేశ్ కురవ సంఘం సీనియర్ నాయకులు జయప్ప రాసాని వెంకట్రామయ్య కవి రచయిత రిటైర్డ్ ప్రొఫెసరు. కురుబ సంఘం వ్యవస్థాపకులు ఆర్యల కృష్ణయ్య కుమారులు రాము వాసుదేవ. నారాయణ బాబు జయన్న కురవ ప్రింటింగ్ మధు ఎక్స్ మిల్ట్రీ శంకర్ ఆడిటర్ మల్లికార్జున కాంట్రాక్టర్ శంకర్ పాముల వెంకటరమణ మల్లీశ్వరి శైలు గోవిందమ్మ అమృతపాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



బంగారుపాలెం, ఏప్రిల్ 7, మనం న్యూస్: బంగారుపాలెం. తవణంపల్లి మండలంలో అన్ని చర్చిలలో క్రైస్తవలు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకొన్నారు ఈ సందర్భంగా శుక్రవారం పాస్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా తవణంపల్లి మండలంఎగువమత్యం గ్రామం సి.ఎస్.ఐ చర్చి నందు ఉదయం 11:30 గంటలకు ఏసుప్రభు వేషధారులతో గ్రామ వీధులలో భజన ఊరేగింపు జరిగింది 12 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సువార్తపాస్టర్ శ్యాం ప్రసాద్ అందించారు ఆయన ప్రసంగిస్తూ 40 రోజులు ఉపవాస ప్రార్థనలు జరుపుకొని శుక్రవారం గుడ్ ఫ్రైడే గురువారం రాత్రి 12 గంటలకు ఆరాధన ఐక్య విందు ప్రభువు రాత్రి భోజనం దేవుని సందేశం జరిగింది శుక్రవారం 12 గంటల నుండి ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలు 1 మాట తండ్రి మీరేమి చేయుచున్నారో వీరు ఎరగరు గనుక వీరిని క్షమించు 2 నేడు నీవు నాతో కూడా పరదేశిలో ఉందువు 3 అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి అని చెప్పెను 4 ఏలియా ఏలియా లామా సభ కాని అని బిగ్గరగా కేక వేసెను ఆ మాటకు నా దేవా నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి 5 నేనుదప్పి గొనుచున్నాను 6 యేసు ఆచిరకపుచ్చుకొని సమాప్తమైనది చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను 7 తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను దేవుని సందేశం సిలువపై పలికిన 7 మాటలు క్రైస్తవ భక్తులకు వివరించారు ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులు శుక్రవారం ఉదయం 12 గంటల నుండి 3 గంటల వరకు ఉపవాసముండి చర్చిలలో ప్రార్థన జరుపు కొన్నారు అదేవిధంగా తవణంపల్లి మండలంలోని ముత్తుకూరు దిగువ మత్యం వీర్ల గుడిపల్లి అరగొండ దిగువ తడకర గాజులపల్లి తవణంపల్లి ఐరాల క్రాస్ తోడతర చెర్లపల్లి పత్రపల్లి మడవనేరి కృష్ణాపురం స్వస్తిక్ నగర్ కొండరాజు కాలువ లో గుడ్ ఫ్రైడే సువార్త సందేశం జరిగిందిఈ కార్యక్రమంలో పాస్టర్ శ్యాం ప్రసాద్ వివిధ చర్చిల పాస్టర్లు ఉపదేశకులు బైబిల్ అమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్యాయత్నం


మదనపల్లె, ఏప్రిల్ 7, మనం న్యూస్ క్రైమ్: భార్య కాపురానికి రాలేదని భర్త పురుగుమందుతాగి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన పెద్దమండ్యం మండలంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని వెలిగల్లు పంచాయతీ నడింపల్లెకు చెందిన మధు (30) కారు డ్రైవర్ గా పనిచేస్తాడు. ఇతని భార్య నందిని నెల రోజుల క్రితం అలిగి పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రావాలని కోరినా ఆమె రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఆయన ఇంట్లోనే పురుగుమందుతాగిఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెద్దమండ్యం పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

## వైయస్సార్సీపి పబ్లిసిటీ వింగ్ ప్రచార ప్రెసిడెంట్ గా రాజా నియామకం



చిత్తూరు, ఏప్రిల్ 7, మనం న్యూస్: వైఎస్ఆర్సిపి పబ్లిసిటీ వింగ్ ప్రచార ప్రెసిడెంట్గా చిత్తూరు నగరం 39 వ డివిజన్ చెందిన రాజా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను పార్టీలకు అతీతంగా అందిస్తున్నది వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్నారు. ఈ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తమకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, చిత్తూర్ ఎమ్మెల్యే శ్రీనివాసులకు , ఇతర ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 7, మనం న్యూస్: మండలం చెర్లోపల్లి గ్రామం లో బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కర ణను ఘనంగా నిర్వహించారు. నాయకులు గ్రామ ప్రజలు యువకుల సంబరాల నడుమ కోలాహలం గా విగ్రహ ఆవిష్కరణ జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత, డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న రానున్న తరుణం లో ఇలాంటి సమయంలో విగ్రహ ఆవిష్కరణ లో పాలు పంచుకోవడం తో ధన్యుడను అయ్యానని వై. సత్యకుమార్ (బాజాపా జాతీయ కార్యదర్శి) అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మారుమూడి విక్టర్ ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్ ఎస్సి కమీషన్ ) రాష్ట్ర బాజాపా నాయకులు కోలా ఆనంద్ గారు, తిరుపతి జిల్లా ఓబీసీ మోర్చా బి.డి బాలాజీ ,తిరుపతి జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు డా. సత్యవేడు మునికృష్ణ, చెర్లోపల్లి సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# మంత్రి రోజాకు జనం నీరాజనం

**- తమ పార్టీ పాలనపై ప్రజాభిప్రాయం కార్యక్రమం**

**- మా భవిష్యత్తు జగనన్న చేతుల్లోనే**

**- పూడి గ్రామ ప్రజల ఆశాభవం..**



తిరుపతి, ఏప్రిల్ 7, మనం న్యూస్ ప్రెస్ క్లబ్: మా నమ్మకం నువ్వే జగనన్న,, మా భవిష్యత్తు నీ చేతుల్లోనే జగనన్న అనే కార్యక్రమం పూడి గ్రామంలో మంత్రి ఆర్కే రోజా ప్రారంభించిన కార్యక్రమానికి మంత్రి రోజాకు ప్రజలు నీరాజనం పలికారు.ఈ కార్యక్రమం వడమల పేట మండలం , పూడి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు... రాష్ట్ర సాంస్కృతిక విభాగం మరియు క్రీడా శాఖ మాత్యులు ' ఆర్కే రోజా సెల్వమణి ' ఇంటింటికి తిరిగి జగనన్న సంక్షేమ పథకా లు పింఛన్లు, ఆధరా ,చేయూత ,జగనన్న నేస్తం , అందుతున్నాయా ... అనే వాటిపై గ్రామస్తులను అడిగి తెలుసుకుని... సంబంధిత బుక్లెట్ పుస్తకంపై వాటి సమాచారాన్ని సేకరించి , వారి ఇంటి గుమ్మానికి జగన్ననే మా భవిష్యత్తు స్టిక్కర్ను అతికించి.. గ్రామ ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వైకాపా టీచర్స్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు , సర్పంచ్ కుసుమ యాధవెంద్ర రెడ్డి , ఏపి బెస్త కార్పొరేషన్ రేనుకా కిరణ్ మరియు పల్లె ప్రజలు పాల్గొన్నారు.

# బైపాస్ పై న్యాయపోరాటానికి సిద్ధం..

**-జేపీసీవి.కోటకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయ వాదుల బృందం..**

**-క్షేత్రస్థాయిలో బాధితుల ఆవేదన విన్న న్యాయవాదులు..**



వి కోట, ఏప్రిల్ 7, మనం న్యూస్ : వి.కోటకు తూర్పు వైపునే బైపాస్ రోడ్డు సాధించాలన్న లక్ష్యంతో ఏర్పడ్డ జేఏసీ న్యాయపోవడానికి సిద్ధమైందని స్పష్టం చేశారు. మండలం అభివృద్ధికి జరగాలంటే తూర్పు వైపునే బైపాస్ రోడ్డు కావాలని చేసుకున్న విన్నపాలను రాష్ట్రస్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడంతో పాటు ఇటీవల కర్ణాటక మీదుగా రోడ్డు అలైన్మెంట్ వేస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇప్పటికే పలమనేరు ఆర్డిఓ కు కర్ణాటక మీదుగా బైపాస్ రోడ్డు వద్దని అభ్యంతరాలు తెలిపిన పట్టించుకోకుండా అటువైపే తిరిగి నోటిఫికేషన్ విడుదల చేయడం సమంజసం కాదన్నారు. చెరువులు వాగులు, వంకలు, స్మశానాలు ప్రభుత్వ భూములను కలుపుకుంటూ రహదారి నిర్మాణం చేపట్టడం సమంజసం కాదని అధికారులకు విన్నవించిన వారు పట్టించుకోకపోవడం వెనుక ఆంతరమేమిటిని ప్రశ్నిస్తున్నారు. వాస్తవాలను వివరిస్తూ సుప్రీంకోర్టు న్యాయవాది రాగ సందేశ్ తో పాటు వారి బృందం వి.కోటకు చేరుకున్నారు.. శుక్రవారం వీకోట చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయవాదులను జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు..ఆపై వీకోట మండలం నెర్నపల్లి పత్రపల్లి పై పల్లి గ్రామాల వద్ద ఉన్నచెరువులు వాగులు, వంకలు మీదుగా వెళుతున్న చోటకు వెళ్లి అక్కడి బాధితులతో న్యాయ బృందం మాట్లాడారు. ఈ మార్గంలో గతంలో హైవే అధికారులు గతంలో వేసిన మార్కింగ్ను కాదని తాజాగా రియల్ ఎస్టేట్ వెంచర్ల మీదుగా రహదారి వెళ్లకుండా పేదల భూములపై మళ్లించాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా హైవే అధికారులు గ్రామాలలో మార్కింగ్ కు వస్తున్నారని గతంలో చూపిన చోటు కాకుండా వేరే చోట మార్కింగ్ వేయడం ఏమిటని వారు నిలదీస్తుంటే వారి నుంచి సమాధానం రావడం లేదని తెలుపుతున్నారు.. నేర్నిపల్లి పంచాయతీ మీదుగా ఇప్పటికే హంద్రీనీవా కాలువ ఎక్స్ప్రెస్ వే తోపాటు బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదనలు వెళ్లాయని ఇప్పుడు తాజాగా బైపాస్ రోడ్డు రావడంతో ఎక్కువగా భూములు కొలుపుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఎక్కువగా ఈ ప్రాంత ంలో పాడి పరిశ్రమ మల్బరీపై ఆధారపడ్డామని బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగితే తాము ఈ మార్గంలో కాలుష్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని మరికొందరు న్యాయ బృందానికి ఆవేదన వ్యక్తం చేశారు. కచ్చితంగా ఈ అంశాలను కోర్టు దృష్టికి తీసుకువెళ్లి వి.కోటకు బైపాస్ రోడ్డు ఎలాంటి ఇబ్బందులు లేనీ మార్గంలో తీసుకువచ్చేది కృషి చేస్తామని న్యాయ బృందం ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్నాయకులు రామచంద్ర నాయుడు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎం.రామచంద్రుడు ఎఐసిసి సభ్యులు ఇనాయతుల్లా ఖాన్..విసికె పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గణపతి, శ్రీనివాసులు,గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

# ఆస్టర్ నారాయణాద్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**- వాకథాన్ని ఫ్లాగ్ ఆఫ్ చేసి ప్రారంభించిన డిఎం హెచ్ ఓ డాక్టర్ యు.శ్రీహరి**

**- ఉచిత ఆరోగ్య పరీక్షలు**

**- మహిళలకు ఉచిత గైనకాలజిస్ట్ సంప్రదింపులు**




తిరుపతి, ఏప్రిల్ 7, మనం న్యూస్ : ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వాకథాన్ పాదయాత్రను డిఎం హెచ్ ఓ డాక్టర్ యు.శ్రీహరి ఫ్లాగ్ ఆఫ్ చేసి ప్రారంభిచారు . ఈ కార్యక్రమం మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ మరియు ఇతర వ్యాధులను నివారించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది . ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వాకథాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ మరియు ఇతర వ్యాధులను నివారించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. పాదయాత్రను డిఎంహెచ్ఓ డాక్టర్ యు.శ్రీహరి ఫ్లాగ్ ఆఫ్ చేసి ప్రారంభించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి వద్ద 2 కిలోమీటర్ల మేర ముగిసింది. అన్ని వయసుల వారు మరియు ఫిట్నెస్ స్థాయిల వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు పాల్గొనే వారందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు మహిళలకు ఉచిత గైనకాలజిస్ట్ సంప్రదింపులు కూడా అందించారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నేను భాగమైనందుకు సంతోషంగా ఉంది, మనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించడం కోసం మంచి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి అని డి ఎం హెచ్ ఓ డాక్టర్ యు.శ్రీహరి అన్నారు.వాకథాన్కు హాజరైన ప్రజలు మరియు మద్దతుతో మేము సంతోషిస్తున్నాము అని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి మరియు మొత్తం శ్రేయస్సును ప్రోత్సహించడానికి శారీరక శ్రమ మరియు ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడం చాలా ముఖ్యం.ప్రపంచ ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడానికి మరియు ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చే స్పాన్సర్ చేయబడిన ఈ దినోత్సవాన్ని 100కి పైగా దేశాల్లో పాటిస్తారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వాకథాన్ చాలా విజయవంతమైంది మరియు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ రాబోయే రోజుల్లో ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

# ప్రజలను ఓట్లు అడగడానికి కేవలం వైసీపీకి మాత్రమే అర్హత ఉంది

**-మండల వైసీపీ నేతలు**



శాంతిపురం, ఏప్రిల్ 7, మనం న్యూస్: 175 స్థానాలను కైవసం చేసుకోవడానికి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజలను ఓట్లు అడగడానికి కేవలం వైసీపీకి మాత్రమే అర్హత ఉందని మండల వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ నేతలు ఉద్ఘాటించారు. శుక్రవారం మండల పరిధిలోని 30 సొన్నేగానిపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి,మాజీ రెస్కో అధ్యక్షుడు జే చక్రపాణి రెడ్డిలు, పాల్గొన్నారు పై కార్యక్రమాన్ని లాంచనంగా పూజ చేసే ప్రారంభించారు అనంతరం గృహ సారధులు కన్వీనర్లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సంక్షేమ కరపత్రాలను అందించి ముఖ్యమంత్రిపై ప్రజలలో ఉన్న సదాభిప్రాయాన్ని మిస్డ్ కాల్ ద్వారా తెలపాలని వారికి సూచించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి 90% ప్రజల మన్ననలను తమ అధినేత పొందారని అన్నారు. ప్రజలలో గతంలోని చంద్రబాబు పాలనని ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి పాలనని బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచిస్తూ తాము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోరుతున్నామన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా పారదర్శకంగా ఉన్నాయన్నారు. గతంలో సంక్షేమ పథకాలను స్వలాభాలకు వాడుకునిచంద్రబాబు నాయుడు అవినీతికి ద్వారాలు తెరిచారన్నారు. ఈ జగనన్న నువ్వే మా నమ్మకం మా భవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని వారు పేర్కొన్నారు ప్రజల మద్దతు తమకే ఉందని ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా ప్రజల మద్దతు పొందే దమ్ము ధైర్యం మా అధినేత జగన్ కి ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేతలు జెఎం కృష్ణమూర్తి, జిల్లా నాయకులు రఘురాం రెడ్డి కో ఆప్షన్ సభ్యులు నిసార్, వైస్ ఎంపీపీ టీవీ పట్టాభి, నేతలు నాగమ్మ చెంగప్ప, మాజీ ఎంపిటిసి రమేష్ రెడ్డి, లోకేష్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, కృష్ణమూర్తి, గంగాధరం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఓట్లు అడగడానికి కేవలం వైసీపీకి మాత్రమే అర్హత ఉంది

### క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం



తిరుపతి, ఏప్రిల్ 7, మనం న్యూస్ ప్రెస్ క్లబ్: తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం జిల్లా ఒలంపిక్ స్టేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ తెలిపారు. తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సహకారంతో మే నెల1 నుంచి 30 వరకు జరగబోయే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి సంబంధించి అన్ని క్రీడా



సంఘాల ప్రతినిధులతో సమావేశమై ఎన్ని కోచింగ్ క్యాంప్స్ నిర్వహించనున్నారు. దానికి కావలసిన క్రీడ సామాగ్రి మరియు ఇతర అంశాల గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా డి ఎస్ డి వో సయ్యద్ , ఒలంపిక్ స్టేషన్ అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్ , కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి సాయి , షాప్ ఆఫ్షల్ కోచ్ గోపి ,హిందూజా, చక్రవర్తి, ప్రేమ్ నాథ్ ,నాగరాజు మరియు క్రీడా సంఘాల ప్రతినిధులు విజయ్ కుమార్, షణ్ముగం ,రెడ్డప్ప, ధనుంజయులు, రమణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే క్రీడా సామగ్రి తో పాటు సర్టిఫికెట్లని అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని కోచింగ్ క్యాంప్ లకు ఫస్ట్ ఎయిడ్ కిట్టు తో పాటు 24 గంటలూ అందుబాటులో ఉండే డాక్టర్లని ఉంచుతామని అన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే





చిత్తూరు, ఏప్రిల్ 7, మనం న్యూస్ : చిత్తూరు నగరంలోని అన్ని చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు పాపులను రక్షించడానికి 2000 సంవత్సరాలకు ముందు ఈ లోకానికి వచ్చాడని పాపం చేసిన రచించడానికి తమకు తాము సిలువలో అర్పించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా యేసు ప్రభు సిలువలో మాట్లాడిన లోక రక్షణకు చెప్పిన 7 వాక్యాలను చర్చిలో ప్రత్యేకంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులు 40 రోజులపాటు ఉపవాసంలో ఉండి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. జాన్ బోస్కో చర్చి ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ర్యాలీ ద్వారా ఏసుక్రీస్తు జీవిత చరిత్రను తెలియజేశారు. అదేవిధంగా జీసస్ సేవ్ చర్చ్, సి ఎస్ ఐ టౌన్ చర్చ్, గుడ్ షేఫర్డ్ చర్చ్, లుక్ చర్చి, తదితరులు చర్చల ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు.

## తితిదే బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ గా పి.రవీంద్రబాబు





తిరుపతి, ఏప్రిల్ 7, మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ గా పి రవీంద్ర బాబు. ప్రధాన కార్యదర్శిగా జి రాజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రామచంద్రయ్య శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి ఎస్ జి ఎస్ హై స్కూల్ నందు తితిదే వెనుకబడిన తరగతుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. నూతనంగా ఎన్నికైన పి. రవీంద్రబాబు. జి రాజ్ కుమార్ లను దుశ్శాలవ. పుష్పగుచ్ఛలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్. ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల సంక్షేమానికి. హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

## ముగిసిన విష్ణు సహస్ర పారాయణం



శ్రీసిటీ, ఏప్రిల్ 7, మనం న్యూస్: శ్రీసిటీ ఆరూరు నర్సరీ వద్ద గల శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత నాలుగు రోజులుగా వైభవంగా సాగుతున్న విష్ణు సహస్ర పారాయణం శుక్రవారం ముగిసింది. విష్ణు సహస్ర పారాయణంతో పాటు చివరిరోజు గణపతి, నవగ్రహ, రుద్ర, మృత్రుంజయ, శ్రీ లక్ష్మీ నారాయణ హోమం మరియు కలస ఉద్వాసన పూజలాచరించారు. పది మంది వేద పండితులతో వేదమంత్రాలతో ఎంతో భక్తి శ్రద్ధాలతో నాలుగు రోజుల కార్యక్రమం జరిగింది. శుక్రవారం పూజల్లో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తో పాటు పలువురు శ్రీసిటీ ఉద్యోగులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. నిర్వాహకులుభక్తజనులకు అన్నదానం మరియు తీర్థప్రసాదాలు అందచేశారు.

# రాబోయే కాలంలో భారత కెప్టెన్ అతడే

## ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రతిభావంతులైన బ్యాటర్లలో సంజూ శాంసన్ ఒకరు. 28 ఏళ్ల అతను ప్రపంచవ్యాప్తంగా భారీ అభిమానులను కలిగి ఉన్నాడు. క్యాష్ రిచ్ లీగ్ పాల్గొన్న ఇన్ని సంవత్స రాలలో తన ఐపీఎల్ జట్ల కోసం అనేక అత్యుత్తమ నాక్లను ఆడాడు. గత రెండేళ్లలో, తన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. కేరళకు చెందిన క్రికెటర్ తన నాయకత్వ నైపుణ్యంతో కూడా ఆకట్టుకు న్నాడు. సంజూ శాంసన్ ఐపీఎల్ 2021లో మొదటిసారిగా రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్గా నియమితుడయ్యాడు.. కానీ 14 మ్యాచ్‌లలో ఐదు మాత్రమే గెలవగలిగాడు. కానీ గత సంవత్సరం, అతను మెరుగైన మరియు మరింత సమ తుల్య జట్టుతో ముందుకు సాగాడు. ప్రారంభ ఎడిషన్ 2008 విజేతగా నిలిచిన తర్వాత మళ్లీ 2022లో మొదటిసారిగా ఐపీఎల్ ఫైనల్‌కు చేరుకుంది.ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోవడంలో విఫలమైనప్పటికీ, జట్టు ప్రదర్శనతో ఆకట్టుకుంది. సంజు తన కెప్టెన్సీతో ఈసారి చాలా మంది కొత్త అభిమానులను సంపాదించాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో రాయల్స్‌కు అతని నాయకత్వ నైపుణ్యాలను చూసి ముగ్ధుడై, దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్, ఐపీఎల్ లెజెండ్ ఏబీ డివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సంజూ శాంసన్ ప్రదర్శన ఇస్తే భవిష్యత్తులో భారత పురుషుల క్రికెట్ జట్టుకు నాయకత్వం వహించగలడని తాను భావిస్తున్నానని చెప్పి పెద్ద అంచనా వేసాడు. సంజు శాంసన్, మనందరికీ తెలుసు, ఒక అద్భుతమైన ఆటగాడు, కానీ అతని కెప్టెన్సీ ఎలా ఉంటుంది? నాకు మొదట గుర్తుకు వచ్చేది అతని ప్రశాంతత అని నేను అనుకుంటున్నాను. ప్రశాంతమైన, రిలాక్స్‌డ్ వ్యక్తి. అతను ఎప్పుడూ దేనితోనూ కలవరపడడు, ఇది కెప్టెన్‌గా చాలా మంచి సంకేతం అని ఏబీ డివిలియర్స్ అన్నారు.వ్యూహాత్మకంగా సంజూ శాంసన్ చాలా మంచివాడని నేను భావిస్తున్నాను. అతను మరింత అనుభ వాన్ని పొంది, జోస్ బట్లర్ వంటి వారితో ఎక్కువ సమయం గడుపుతున్నందున అతను ఇంకా మెరుగుపడగలడని, కాలక్రమేణా ఇంకా మెరుగుపడతాడని నేను భావిస్తున్నాను అని ఏబీ డివిలయర్స్ అన్నాడు. అతను ఇప్పుడు అక్కడ నేర్చుకోవలసింది చాలా ఉంది అన్నాడు. సంజూ శాంసన్ కుడిచేతి వాటం బ్యాటర్ రాబోయే సంవత్సరాల్లో టీమ్ ఇండియాకు కొన్ని మంచి ప్రదర్శనలు ఇవ్వడం కొనసాగిస్తే.. రాబోయే ఒకటి లేదా రెండేళ్లలో మెన్ ఇన్ బ్లూ కెప్టెన్‌గా అతనిని చూసినా ఆశ్చర్యపోనవసరం లేదు. అయితే అతను అద్భుతమైన కెప్టెన్‌గా ఉండటానికి అన్ని అర్హతలు కలిగి ఉన్నాడని అఆ డివిలియర్స్ పేర్కొన్నాడు. ఎవరికి తెలుసు, బహుశా ఒక సంవత్సరం లేదా రెండు లేదా మూడు సంవత్సరాలలో ఒక రోజు అయినా, భారత జట్టులోని ఒక ఫార్మాట్‌కు చాలా సులభంగా సంజు శాంసన్ కెప్టెన్‌గా ఉండగలడు అని డివిలియర్స్ అన్నాడు. అది అతని క్రికెట్ ప్రపంచానికి మేలు చేస్తుందని నేను భావిస్తున్నాను.. అతను సుదీర్ఘకాలం పాటు కెప్టెన్‌గా ఉండగలిగితే ఒక మంచి పరిమాణం అని ఏబీ డివిలియర్స్ తెలిపాడు.

## సరిపోని ఐర్లాండ్ పోరాటం..

### బంగ్లాదేశ్ ఖాతాలో మరో సిరీస్



ఢాకా: ఢాకా వేదికగా ఐర్లాండ్‌తో జరిగిన ఏకైక టెస్ట్‌లో బంగ్లాదేశ్ సూపర్ విక్టరీ సాధించింది. ఈ గెలుపుతో బంగ్లాదేశ్.. ప్రస్తుత పర్యటనలో ఐర్లాండ్‌ను మూడు ఫార్మాట్లలో మట్టికరిపించి, సొంతగడ్డపై తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ సిరీస్‌కు ముందు స్వదేశంలో జగజ్జేత ఇంగ్లండ్‌ను సైతం ఓ ఆట ఆడుకున్న (3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్) బంగ్లా టైగర్స్.. తాజాగా పసికూన ఐర్లాండ్‌పై అదే స్థాయిలో రెచ్చిపోయారు. 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకున్న ఆ జట్టు.. టీ20 సిరీస్‌ను 2-1 తేడాతో, టెస్ట్ సిరీస్‌ను 1-0 తేడాతో గెలుచుకుంది. మ్యాచ్ విషయానికొస్తే.. నాలుగు రోజుల్లో ముగిసిన ఏకైక టెస్ట్ మ్యాచ్లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్ అద్భుతంగా పోరాడినప్పటికీ, ఓటమి నుంచి తప్పించుకో లేకపోయింది. 286/8 ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఐర్లాండ్.. మరో 6 పరుగులు మాత్రమే జోడించి మిగతా 2 వికెట్లు కోల్పోయింది. బంగ్లా ముందు ఫైటింగ్ టార్గెట్ ఉంచుతుందని భావించిన ఐర్లాండ్ ఆఖరి 2 వికెట్లు వెంటవెంటనే కోల్పోయి ఓటమిని అప్పుడే పరోక్షంగా అంగీకరించింది. 138 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 3 వికెట్లు కోల్పోయి ఆడుతూ పాడుతూ విజయం సాధించింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో శతక్కొట్టిన (126)ముష్ఫికర్..రెండో ఇన్నింగ్స్‌లోనూ (51 నాటౌట్) అర్ధసెంచరీ సాధించి, తన జట్టును విజయతీరాలకు చేర్చాడు.మొమినుల్ హాక్ 20 పరుగులతో అజేయంగా నిలువగా.. తమీమ్ ఇక్బాల్(31),లిటన్ దాస్ (23) జట్టు విజయంలోతలో వేశారు. సెకెండ్ ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్ వికెట్ కీపర్ టకెర్(108) సెంచరీ పోరాటం వృధా అయ్యింది.

## ఐపీఎల్‌లో ఆర్సీబీ మరో చెత్త రికార్డ్..



న్యూఢిల్లీ: ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేరిట ఇప్పటికే ఒక చెరగని చెత్త రికార్డ్ ఉంది. కేవలం 49 పరుగులకే ఆలౌట్ అయ్యి.. అత్యల్ప స్కోరుకి చాపచుట్టేసిన జట్టుగా నిలిచింది. 2017లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఆర్సీబీ ఈ 'చెత్త' రికార్డ్‌ని తన పేరిట లిఖించుకుంది. ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ తరపున ఏ ఒక్కరు కూడా రెండంకెల స్కోరును నమోదు చేయలేదంటే.. ఎంత చిత్తుచిత్తుగా ఓడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అదే ఆర్సీబీ జట్టు ఇదే ఐపీఎల్‌లో మరో చెత్త రికార్డ్‌ని నమోదు చేసింది. ఐపీఎల్ హిస్టరీలో 125 పరుగులలోపు అత్యధిక సార్లు (15 సార్లు) ఆలౌటైన జట్టుగా అవతరించింది. ఏప్రిల్ 7వ తేదీన కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో 123 పరుగులకే ఆర్సీబీ ఆలౌట్ అవ్వడంతో, ఈ చెత్త రికార్డ్ ఆ జట్టు సొంతం అయ్యింది. ఆర్సీబీతో పాటు ఢిల్లీ క్యాపిటల్స్ కూడా 15 సార్లు 125 స్కోరులోపే ఆలౌటైంది. ఈ రెండు జట్ల తర్వాత రాజస్థాన్ రాయల్స్ 11 సార్లు, కేకేఆర్, ముంబై ఇండియన్స్ 9 సార్లు, పంజాబ్ 8 సార్లు 125 పరుగుల లోపు ఆలౌటయ్యాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీపై కేకేఆర్ జూలు విదిల్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. కేకేఆర్ ఇన్నింగ్స్‌లో శార్దూల్ ఠాకూర్ 68 పరుగులతో శివాలెత్తతగా.. గుర్బాజ్ (57), రింకూ సింగ్ (46) కూడా అదరగొట్టారు. ఇక 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ.. మొదట్లో శుభారంభం చేసినా, ఆ తర్వాత స్పిన్నర్ల దెబ్బకు పతనమైంది. వరుణ్ చక్రవర్తి (4/15), సునీల్ నరైన్ (2/16), సుయశ్ శర్మ (3/30) దారుణంగా దెబ్బకొట్టడంతో.. ఆర్సీబీ 17.4 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌటై, ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ ఓటమి దెబ్బకు.. ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానం నుంచి ఏకంగా ఏడో స్థానానికి పడిపోయింది.

## 'ఏదో అనుకుంటే, ఇంకేదో జరిగింది..'



న్యూఢిల్లీ: ఏప్రిల్ 7వ తేదీన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్రౌండర్ శార్దూల్ ఠాకూర్ ఎలా తాండవం చేశాడో అందరికీ తెలుసు. టాపార్డర్‌తో స్టార్ బ్యాటర్లు చేతులెత్తేస్తే.. ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగిన శార్దూల్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. 89 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి, 150 పరుగులు చేయడం కేకేఆర్‌కి గగనమేనని అనుకున్న తరుణంలో.. ఇతడు విలయతాండవం చేసి జట్టుకి భారీ స్కోరుని అందించాడు. కేవలం 29 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 68 పరుగులు చేసిన శార్దూల్.. రింకూ సింగ్‌తో కలిసి ఆరో వికెట్‌కి అక్షరాల 103 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించాడు. శార్దూల్ కారణంగానే ఆర్సీబీపై కేకేఆర్ 81 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిందని చెప్పుకోవడంలో సందేహమే లేదు. ఈ నేపథ్యంలోనే శార్దూల్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. అభిమానులు 'లార్డ్ శార్దూల్' అంటూ ఆకాశానికెత్తేస్తుండగా.. మాజీలు సైతం అతడ్ని పొగడకుండా ఉండలేకపోతున్నారు.తాజాగా టీమిండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ సైతం శార్దూల్‌పై ప్రశంసలతో ముంచెత్తాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ.. ''జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు శార్దూల్ ఠాకూర్ ఆడిన ఇన్నింగ్స్ నిజంగా ప్రశంసనీయం. కేకేఆర్ టాపార్డర్, స్టార్ బ్యాటర్లు డగౌట్లో కూర్చున్న వేళ.. శార్దూల్ మైదానంలోకి దిగి, ప్రత్యర్థి జట్టు బౌలర్లకు ధీటుగా బదులిచ్చాడు. ఒక్కసారిగా అతడు మ్యాచ్ స్వరూపాన్నే మార్చివేశాడు. నిజానికి.. ఆండ్రీ రసెల్, నితీశ్ రాణా, మన్దీప్ సింగ్ నుంచి ఇలాంటి ఇన్నింగ్స్ ఊహిస్తాం. కానీ.. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ, శార్దూల్ చెలరేగిన తీరు అద్భుతం. ఎవరూ ఊహించని రీతిలో మెరుపు అతడు ఇన్నింగ్స్ ఆడాడు. టీ20లలో అతడికి ఇదే అత్యధిక స్కోరు. వికెట్లు తీస్తాడని.. ఆరు, ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని కేకేఆర్ అతడిని కొనుగోలు చేసింది. తనను ఎంపిక చేసి, కేకేఆర్ యాజమాన్యం ఎలాంటి తప్పు చేయలేదని శార్దూల్ నిరూపించుకున్నాడు'' అని అంటూ ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.

## లైంగిక వేధింపుల కేసు.. స్టార్ క్రికెటర్ కోచ్ అరెస్ట్



న్యూఢిల్లీ: తన వద్ద శిక్షణ పొందుతున్న ముగ్గురు క్రికెటర్లను లైంగికంగా వేధించాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రికెట్ కోచ్ నరేంద్ర షా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. యువ క్రికెటర్లను లైంగికంగా వేధించిన కేసులో కోచ్ నరేంద్ర షాను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరాఖండ్ క్రికెట్ సంఘంలో ఆఫీసు బేరర్‌గా ఉన్న నరేంద్ర తనపై ఆరోపణలు రావడంతో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అయితే అతనికి రిషికేశ్ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. శుక్రవారం డిశ్చార్జ్ అయిన వెంటనే అరెస్టు చేసినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. టీమిండియా మహిళా క్రికెటర్ స్నేహ్ రాణాకు కోచింగ్ ఇచ్చిన ప్రముఖ క్రికెట్ కోచ్ నరేంద్ర షా ఒక అమ్మాయిని లైంగికంగా వేధించినందుకు అతనిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడంతో ఆత్మహత్యాయత్నం చేశాడు. స్నేహ్ రాణాను అంతర్జాతీయ క్రికెట ర్‌గా తీర్చిదిద్దిన నరేంద్ర షా.. డెహ్రాడూన్‌లో క్రికెట్ అకాడమీ నిర్వహిస్తున్నాడు. మోలి జిల్లాకు చెందిన ఓ మైనర్ బాలిక చదువుకుంటూనే నరేంద్ర షా క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. అయితే గత కొంతకాలంగా ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న నరేంద్ర షా.. లైంగికంగా వేధించినట్లు తెలుస్తోంది. తన వద్ద శిక్షణ పొందుతున్న మైనర్తో సహా ముగ్గురు క్రికెటర్లను లైంగికంగా వేధించాడని ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన ఆడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాంతో పోలీసులు అతడిపై పోక్సో యాక్ట్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదుచేశారు. ఆడియో లీక్ కావడంతో పరువు పోయిందని భావించిన నరేంద్ర షా.. రెండ్రోజుల క్రితం తన ఇంట్లో పాయిజన్ తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని నెహ్రూ కాలనీ పోలీసులు తెలిపారు. క్రికెట్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్‌గా సస్పెండ్ చేయబడిన నరేంద్ర షా గురువారం రాత్రి ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు నుండి డిశ్చార్జ్ అయ్యారని, వెంటనే అరెస్టు చేశామని పోలీస్ అధికారి పంకజ్ గైరోలా తెలిపారు.ప్రస్తుతం స్నేహ్ రాణాకు కోచ్‌గా ఉన్న నరేంద్ర షా ఉత్తరాఖండ్ క్రికెట్ సంఘం మాజీ సభ్యుడు. నరేంద్రపై పోక్సో కేసు నమోదైనట్లు తెలుసుకున్న ఉత్తరాఖండ్ క్రికెట్ అసోసియేషన్ అతడిని పదవి నుంచి తొలగించింది. నరేంద్ర షాపై వచ్చిన లైంగిక ఆరోపణల నేపథ్యంలో అతనిపై ఉత్తరాఖండ్ క్రికెట్ అసోసియేషన్ చర్యలు తీసుకుంది. అసోసియేషన్ కో కన్వీనర్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు, షాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాఖండ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్పర్సన్ ఉషా నేగీ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీలకు లేఖ రాశారు.

## క్రికెట్ ఆడుతుండగా గుండెపోటు.. యువకుడు మృతి





హుస్నాబాద్: క్రికెట్ ఆడుతూ ఓ యువకుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో చోటుచేసుకుంది. పట్టణంలో జరుగుతున్న కేఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో శనిగరం ఆంజనేయులు (37) పాల్గొన్నారు. ఈ క్రమంలో బౌలింగ్ చేస్తుండగా ఆయనకు గుండెపోటు వచ్చింది. దీంతో ఆంజనేయులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే సహచరులు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతుడి స్వస్థలం చిగురుమామిడి మండలం సుందరగిరి. ఈ ఘటనతో హుస్నాబాద్‌లో విషాదం నెలకొంది.

# అంతర్జాతీయ స్థాయిలో 'బలగం' హవా..


## ఉత్తమ దర్శకుడిగా వేణుకు అవార్డు





కథలో కంటెంట్ ఉండాలే కానీ బడ్జెట్, స్టారింగ్‌తో సంబంధం లేదని నిరూపించిన సినిమాల్లో బలగం ఒకటి. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. కుటుంబాల మధ్య ఉండే భావోద్వేగాలను అత్యంత సహజంగా తెరకెక్కించి ప్రేక్షకులను కంటతడి పెట్టించాడు దర్శకుడు వేణు. దర్శకుడిగా తొలి సినిమానే అయినా అద్భుతంగా తెరకెక్కించారు. ప్రేక్షకులతో పాటు విమర్శకులను సైతం మెప్పించిందీ మూవీ. దీంతో బలగానికి అవార్డులు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను అందుకున్న బలగం తాజాగా మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డును సొంతం చేసుకుంది.అరౌండ్ ఇంటర్నేషనల్ అవార్డ్స్ - ఆమ్‌స్టర్‌డ్యామ్ కార్యక్రమంలో అవార్డును అందుకుంది. ఉత్తమ దర్శకుడి విభాగంలో వేణు దీనిని అందుకున్నారు. యూకే, యూఎస్, చైనా.. ఇలా పలు దేశాలకు చెందిన చిత్రాలు, దర్శకులను వెనక్కి నెట్టి వేణు ఈ అవార్డును అందుకోవడం విశేషం. తాజాగా వచ్చిన అవార్డుతో 'బలగం' ఖాతాలో ఏకంగా తొమ్మిది అవార్డులు చేరాయని దర్శకుడు వేణు పేర్కొన్నారు.ఇదిలా ఉంటే బలగం చిత్రానికి ఇప్పటికే గ్లోబల్ స్థాయిలో 6 అవార్డులను అందుకుంది. పలు అంతర్జాతీయ అవార్డులకు బలగంను పంపినట్లుగా చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో బలగానికి మున్ముందు ఇంకెన్ని అవార్డులు వరిస్తాయో అన్న అంశం ఆసక్తిగా మారింది. ఇక మార్చి 3వ తేదీన విడుదలైన బలగం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలు, చావు చుట్టూ అల్లుకున్న కథ ప్రేక్షలను ఎంతగానో మెప్పించింది.


## ఆసుపత్రిలో చేరిన ప్రముఖ నటి కుష్బూ..



సీనియర్ నటి కుష్బూ ఆసుపత్రిలో చేరారు. తీవ్ర జ్వరం కారణంగా హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరారు. హాస్పిటల్ బెడ్‌పై ఉన్న ఫొటోలను షేర్ చేసి తన ఆరోగ్య పరిస్థితి వివరించారు. ''జ్వరం, ఒళ్లు నొప్పులు, నీరసం అన్నీ వేధిస్తున్నాయి. అదృష్టవశాత్తు నేను మంచి ఆసుపత్రిలో చేరాను. ఆరోగ్యం కొంచెం బాలేక పోయినా దయచేసి నిర్లక్ష్యం చేయవద్దు. అలా పట్టించుకోకపోతే కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది'' అని ట్వీట్ చేశారు. ఇది చూసిన అభిమానులు ఆమె త్వరగా కోలుకోవాలని కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం కుష్బూ తెలుగు, తమిళ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల తెలుగులో 'ఆడాళ్లూ మీకు జోహార్లు' సినిమాలో తన నటనతో ఆకట్టుకు న్నారు. ఇక 'పొన్నియిన్ సెల్వన్ పార్ట్ 2' ట్రైలర్ విడుదల వేడుకకు హాజరయ్యారు. మణిరత్నంతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు.


మనం సినిమా

## రిలీజ్‌కు రెడీ అవుతున్న 'జోకర్'



అమెరికన్ సైకలాజికల్ థ్రిల్లర్ 'జోకర్' సినిమా 2019లో రిలీజ్ అయ్యి సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. వరల్డ్ వైడ్ థియేట్రికల్ రన్‌లో జోకర్ సినిమా వన్ బిలియన్ డాలర్స్ రాబట్టి వరల్డ్స్ బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ మూవీకి సీక్వెల్‌ని అనౌన్స్ చేసిన టాడ్ ఫిలిప్స్ గతంలో తన ఇన్‌స్టాగ్రామ్ లో 'జోకర్: ఫోలీ ఎ డ్యూక్స్' అప్డేట్‌ని రివీల్ చేశాడు. 'జోకర్' జియోక్విన్ ఫీనిక్స్ టైటిల్ రోల్ ప్లే చేసిన ఈ మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ నుంచి క్విన్‌గా 'లేడీ గాగా' ఫస్ట్ లుక్‌ని టాడ్ ఫిలిప్స్ రిలీజ్ చేశాడు. డైరెక్టర్ టాడ్ ఫిలిప్స్ అప్‌లోడ్ చేసిన ఫోటోలో జోక్విన్ ఫీనిక్స్ ప్లే చేసిన 'జోకర్'తో పాటు గాగా ఒక వాల్‌కి ఆనుకుని నిలబడి ఉంది. ఈ పోస్టర్‌ని షేర్ చేస్తూ, ఫిలిప్స్ 'హ్యాపీ వాలెంటైన్స్ డే' అని క్యాప్షన్ ఇచ్చాడు.దర్శకుడు ఫిలిప్స్, లేడీ గాగాతో కలిసి పనిచేయడం ఇది రెండోసారి. వీరిద్దరు గతంలో 'ఎ స్టార్ ఈజ్ బోర్న్' చిత్రంలో కలిసి పనిచేశారు. లేడీ గాగా రావడంతో జోకర్ 2పై అంచనాలు మరింత పెరిగాయి. ఆ అంచనాలకి ఏ మాత్రం తగ్గకుండా జోకర్ 2 ఉంటాడని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. లేటెస్ట్‌గా జోకర్ 2 షూటింగ్ కంప్లీట్ అయ్యిందని ట్వీట్ చేసింది. లేడీ గాగా, జియోక్విన్ ఫీనిక్స్ ఫోటోలని పోస్ట్ చేసింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కంప్లీట్ చేసుకోని జోకర్ 2 సినిమా అక్టోబర్ 4న ఆడియన్స్ ముందుకి రానుంది. మరి పార్ట్ 1తో పది వేల కోట్లు రాబట్టిన జోకర్ ఫిల్మ్ యూనిట్, జోకర్ 2తో వరల్డ్ వైడ్ ఎలాంటి సెన్సేషనల్ కలెక్షన్స్‌ని రాబడతారో చూడాలి.

## 'పుష్ప 2' టీజర్ వచ్చేసింది..



ఇప్పుడు సినీప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2. గతంలో వచ్చిన ఈ పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద ఏరెంజ్‌లో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. ఈ మూవీతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ అందుకున్నారు బన్నీ.. డైరెక్టర్ సుకుమార్ రూపొందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇటీవల ఈ నుంచి విడుదలైన గ్లింప్స్‌తో అంచనాలు రెట్టింపు అయ్యాయి. కాగా ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా.. కాసేపటి క్రితం ఈ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా విడుదలైన వీడియో హైప్ పెంచేసింది. ఇందులో బన్నీ సరికొత్త అవతారంలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఎనిమిది బుల్లెట్ గాయాలతో శేషాచలం అడవిలోకి తప్పించుకోపోయిన పుష్ప రాజ్ కోసం అటు పోలీసులు.. ఇటు మీడియా సెర్చింగ్ అంటూ ఉత్కంఠను క్రియేట్ చేశారు మేకర్స్.వేర్ ఈజ్ పుష్ప.. హంట్ బిఫోర్ రూల్ అంటూ ఇటీవల విడుదలైన గ్లింప్స్ వీడియో సినీ ప్రియులను ఆకట్టుకోగా.. తాజాగా విడుదలైన వీడియోకు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో బన్నీకి జోడిగా రష్మిక మందన్నా నటిస్తుండగా.. మలయాళీ నటుడు ఫహద్ ఫాజిల్, అనసూయ, సునీల్ కీలకపాత్రలలో నటిస్తున్నారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

# ఓటీటీకీ సెన్సార్ బోర్డు ఉండాలి

## సల్మాన్ ఖాన్ కీలక వ్యాఖ్యలు



ప్రస్తుతం ఓటీటీలో వస్తోన్న కంటెంట్‌పై అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓటీటీలో అశ్లీలత ఎక్కువైందని భావించిన ఆయన.. థియేటర్ల మాదిరిగానే ఓటీటీలకూ సెన్సార్‌బోర్డ్ ఉండాలని అన్నారు. భారతదేశంలోని నియమ నిబంధలను పాటించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఫిలింఫేర్ అవార్డుల ఆరంభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఈ మేరకు స్పందించారు.''ఓటీటీకి కూడా సెన్సార్ ఉండాలి. ఓటీటీ వేదికగా పెరుగుతోన్న అశ్లీల, అసభ్య కంటెంట్‌ను నిలిపివేయాలి. 15 ఏళ్ల వయసు పిల్లలూ వాటిని చూసే అవకాశం ఉంది. ఒకవేళ మీ పిల్లలే ఇలాంటివి చూస్తే మీరు అంగీకరిస్తారా? కాబట్టి ఓటీటీలోకి వచ్చే కంటెంట్‌పై పర్యవేక్షణ ఉండాలి. కంటెంట్ ఎంత మంచిగా ఉంటే అంత ఎక్కువ ప్రేక్షకాదరణ లభిస్తుంది'' అని సల్మాన్ పేర్కొన్నారు.అనంతరం ఆయన ఇలాంటి అశ్లీల కంటెంట్‌లో నటిస్తోన్న వారిని ఉద్దేశిస్తూ.. ''ఒకవేళ మీరే కనుక మితిమీరిన రొమాన్స్, ఎక్స్‌పోజింగ్, ముద్దు సన్నివేశాల్లో నటిస్తే.. ఆ దృశ్యాలను మీ ఇంట్లో పనిచేసేవాళ్లు కూడా చూస్తారు. దాని వల్ల మీ భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. కాబట్టి, హద్దులు దాటిల్సిన అవసరం లేదు. మనం భారత దేశంలో నివసిస్తున్నాం. గతంలో ఇలాంటివి వచ్చి ఉండొచ్చు.ఇప్పుడు ప్రతిఒక్కరూ మంచి కంటెంట్‌ను అందించడం కోసం వర్క్ చేస్తున్నారు'' అని ఆయన వివరించారు.

### అవార్డు షోల్లో డ్యాన్సులు..!

''మైనే ప్యార్ కియా' విడుదలయ్యాక ఫిలింఫేర్ అవార్డుకు నేను నామినేట్ అయ్యాను. నిర్వాహకులు ఫోన్ చేసి.. నాకు అవార్డు తప్పకుండా వస్తుందని చెప్పారు. నా కుటుంబాన్ని తీసుకుని కార్యక్రమానికి వెళ్లాను. తీరా చూస్తే జాకీ ష్రాఫ్‌కు అవార్డు ఇచ్చారు. ఆ క్షణం నేను అవమానంగా ఫీలయ్యా. ఆరోజు నేను అక్కడ డ్యాన్స్ చేయాల్సి ఉండగా.. చేయనని చెప్పా. నిర్వాహకులకు ఏం చేయాలో అర్థం కాలేదు. డ్యాన్స్ చేస్తే డబ్బులు ఇస్తామని అన్నారు. నేను పెద్ద మొత్తంలో డిమాండ్ చేశా. వాళ్లు చెల్లించారు. ఆనాటి నుంచి అవార్డుల షోలో డ్యాన్స్ చేస్తే నటీనటులకు డబ్బులు ఇవ్వడం మొదలు పెట్టారు. ఇక నా కుటుంబంలో చాలా మంది ఇండస్ట్రీలో ఉన్నారు. నా తండ్రికి, నాకూ ఇప్పటికే ఎన్నో అవార్డులు వచ్చాయి. యువ తరానికి అవార్డులిచ్చి వారిని ప్రోత్సహించాలని నేను ఏనాడో చెప్పా'' అని సల్మాన్ అన్నారు.

## బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైన మరో స్టార్ హీరో..



ప్రస్తుతం సౌత్ మూవీస్ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్నాయి. కేజీఎఫ్, ఆర్ఆర్ఆర్, పుష్ప, కార్తికేయ 2లు ఇటు దక్షిణాదిలోనే కాకుండా.. ఉత్తరాది ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. దీంతో ఇప్పుడు బాలీవుడ్ స్టార్స్ చూపు సౌత్‌పై పడింది. ఇప్పటికే పలువురు ముద్దుగుమ్మలు తెలుగులో సినిమాలు చేసి సక్సెస్ కాగా.. మరికొందరు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక స్టార్ హీరోస్ సైతం తెలుగు తెరపై అలరించేందుకు రెడీ అవ్వగా.. ఇప్పుడు టాలీవుడ్ హీరోస్ మాత్రం బాలీవుడ్ బాట పడుతున్నారు. బీటౌన్ హీరోలతో కలిసి మరింత వినోదాన్ని పంచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే బ్రహ్మాస్త్రంతో అక్కినేని నాగార్జున నార్త్ అడియన్స్ ముందుకు రాగా.. కిసీ కా భాయ్ కిసీ కా జాన్‌తో వెంకటేష్ సందడి చేయబోతున్నారు. ఇందులో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సైతం అదితి పాత్రలో కనిపించనున్నారు.ఇదిలా ఉంటే.. ఇప్పుడు వార్ 2 చిత్రంతో ఎన్టీఆర్ సైతం ఆ బాటలో పయనించనున్నట్లు ప్రచారం సాగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి తారక్ స్క్రీన్ షేర్ చేసుకో నున్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పుడు ఈ జాబి తాలోకి హీరో రవితేజ కూడా చేరుతున్నట్లు తెలుస్తోంది. ఆయన యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి ఓ చేయనున్నారని తెలుస్తోంది. టాలీవుడ్ హీరో రానా.. కరణ్ జోహార్, ఏసియన్ సునీల్ దీన్ని సంయుక్తంగా నిర్మించను న్నారని వినిపిస్తున్నాయి. అంతేకాకుండా.. ఇటీవల ఘోస్ట్‌ను రూపొందించిన ప్రవీణ్ సత్తారు ఈ మూవీని తెరకెక్కించనున్నారట. ఈ ఏడాది ద్వితీయార్థంలో ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశముందని టాక్ నడుస్తోంది. తాజాగా రవితేజ నటించిన రావణాసుర చిత్రం ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ అందుకుంటోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.